/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
14-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 255
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, శనివారం, తిథి : అమావాస్య సా.11.24 వరకు, నక్షత్రం: హస్త, మ:04.24 వరకు, వర్జ్యం: ఉ.01.00-02.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.45-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.07-10.34 వరకు



## గాజా స్ట్రిప్‌పై నిప్పుల వర్షం

భారీ ఆపరేషన్‌కు ఇజ్రాయిల్ సిద్ధం..

24 గంటల్లో గాజా ఖాళీ చేయాలని వార్నింగ్..

సిరియా విమానాశ్రయాలపై బాంబుల వర్షం

ఇప్పటి వరకు జరిగిన యుద్ధంలో 258 మంది సైనికులను కోల్పోయినట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడి

**జెరూసలేం, అక్టోబర్ 13 :** ఇజ్రాయిల్ చరిత్రలోనే అత్యంత దారుణమైన దాడిని ఎదుర్కొంది. హమాస్ ఉగ్రవాదులు శనివారం ఇజ్రాయిల్‌పై రాకెట్లు ద్వారా దాడులకు పాల్పడ్డారు. గాజా నుంచి ఇజ్రాయిల్‌లోకి చొరబడి

..మిగతా 2లో

# కాంగ్రెస్‌కు షాక్



## పార్టీకి పొన్నాల లక్ష్మయ్య రాజీనామా

బిసి కార్డును ఉపయోగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

కేటీఆర్‌తో మంతనాలు.. బీఆర్ఎస్‌లో చేరికకు సిద్ధం

**హైదరాబాద్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. జనగామ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఆయన, రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్‌లో చేరనున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖలకు మంత్రిగా పని చేశారు. వైఎస్ కేబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణకు తొలి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. పొన్నాల లక్ష్మయ్య వరంగల్ జిల్లాలోని జనగాం నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి దక్కకపోవడంతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పాడు. 15 ఫిబ్రవరి 1944లో వరంగల్ జిల్లాలో జన్మించిన పొన్నాల 1980 నుంచి కాంగ్రెస్‌లో పని చేస్తున్నారు. రాజీనామాతో జనగామ అభ్యర్థిగా పొన్నాల లక్ష్మయ్యను కేసీఆర్ ప్రకటిస్తారన్న ప్రచారం జరుగుతోంది. పల్లా రాజేశ్వర్ రెడ్డిని అభ్యర్థి అని చెప్పినా అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఆర్టీసీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానంలో పొన్నాలను బరిలోకి దింపుతారన్న ప్రచారం జరుగుతోంది. బీసీ కార్డును ప్రయోగిస్తే లాభం చేకూరుతుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖలో పొన్నాల లక్ష్మయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోందని లేఖలో ప్రస్తావించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయన్న ఆయన, తన లాంటి సీనియర్ నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూడడం దురదృష్టకర పరిణామమని వెల్లడించారు. ఢిల్లీకి వచ్చిన 10రోజులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలుద్దామని ప్రయత్నిస్తే, ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వలేదని ఆరోపించారు. ఫోన్‌లో

..మిగతా 2లో

## మెదక్ ఆత్మగౌరవాన్ని డబ్బుతో కొనలేరు

మంత్రి హరీష్‌రావు

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన హరీష్‌రావు

పద్మారెడ్డి హ్యాట్రిక్ కోసం పని చేస్తా

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



**పాపన్నపేట, అక్టోబర్ 13 (మనం న్యూస్):** మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని డబ్బుతో కొనలేరని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. శశిధర్‌రెడ్డితోపాటు వివిధ మండలాల నుండి సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మెదక్ ప్రజలు ఆత్మగౌరవాన్ని డబ్బులతో కొనలేరని, డబ్బొక్కటే పరధానం కాదని ఆత్మగౌరవం అన్నిటికంటే ముఖ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలవాలంటే ప్రజల ప్రేమ ఉండాలని, ప్రజలకు సేవ చేయాలన్నారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా మెదక్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, మెదక్ ప్రత్యేక జిల్లా అయిందంటే దానికి పద్మారెడ్డి కృషి, సీఎం కేసీఆర్ ఆశీర్వాదం

..మిగతా 2లో



## ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు..


భారత్‌లోని ఇజ్రాయిలీలకు భద్రత..

అప్రమత్తమైన పలు రాష్ట్రాలు..

శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఢిల్లీలో హై అలర్ట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13 :** ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడి, తర్వాత గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ వైమానిక దళం విరుచుకుపడుతుంది. ఇదిలా ప్రపంచంలో పలు దేశాలు రెండుగా చీలిపోయాయి. కొందరు భారత్,

..మిగతా 2లో



## ఘర్షణలతో ఎవరికీ ప్రయోజనం ఉండదు

ఇజ్రాయెల్ సంక్షోభం వేళ మోదీ వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

## తెలంగాణ ఎన్నికలపై ఇసి ప్రత్యేక దృష్టి

అధికారుల తీరుపై ఫిర్యాదుల వెల్లువ

పలువురు అధికారుల బదిలీతో కొత్తవారి నియామకం

హైదరాబద్ సీపీ మినహా కొత్తగా ఎస్పీల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



## మంత్రి వేముల మాతృమూర్తి భౌతికకాయానికి సీఎం నివాళులు

వేముల కుటుంబానికి సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్/నిజామాబాద్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు నివాళులర్పించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూరులోని మంత్రి నివాసానికి వెళ్లి మంజులమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మంత్రి వేములను, ఆయన కుటుంబసభ్యులను సీఎం పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వెంట స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా,

..మిగతా 2లో

## ఓటమి భయంతోనే ఈటల రెండు చోట్ల పోటీ

ఈటల రాజేందర్‌కు దమ్ముంటే.. గజ్వేల్లో మాత్రమే పోటీ చేయాలి

భూ కబ్జాలు, మతతత్వ పార్టీలకు అధికారం ఇవ్వొద్దు : మంత్రి గంగుల



**కరీంనగర్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఒకేచోట పోటీ చేయాలని, ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ చేస్తానని చెబుతున్నాడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. దమ్ముంటే గజ్వేల్‌లో ఒకే చోట పోటీ చేయాలని రెండు చోట్ల చేయాల్సిన అవసరం ఎందుకని ప్రశ్నించారు. శుక్రవారం కొత్తపల్లి మండలం చింతకుంటలో జరిగిన బీఆర్ఎస్ యువత ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేస్తానన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఈటలకు దమ్ముంటే గజ్వేల్‌లో మాత్రమే కేసీఆర్‌పై పోటీ చేయాలని, హుజురాబాద్‌లో కూడా బరిలో నిలుస్తానని చెప్పున్నాడంటే ఓటమి భయంతోనే అలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ బీఫారాలు ఢిల్లీలో ఒకే చోట సిద్ధమవుతాయని, ఈ రెండు పార్టీలు కలిసే ఉంటాయని మంత్రి గంగుల ఆరోపించారు. బీజేపీకి తెలంగాణలో గుండు సున్నా వస్తుందని, ఆ భయంతోనే ఈటల

..మిగతా 2లో



## బీఆర్ఎస్ సీఎం అభ్యర్థి కేసీఆరే..

కాంగ్రెస్, బీజేపీ వారి అభ్యర్థి చెప్పగలరా..?

40 చోట్ల అభ్యర్థులే లేని కాంగ్రెస్.. 70 చోట్ల ఎలా గెలుస్తుంది..?

100 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం..

బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం..

పొన్నాల బీఆర్ఎస్‌లో చేరుతానంటే రేపే వెళ్లి ఆహ్వానిస్తా..

మంత్రి కేటీఆర్

2

## కవితది లిక్కర్ బోర్డు రాజకీయం

నాది పసుపుబోర్డు తెచ్చిన ఘనత

బీఆర్ఎస్ అవినీతికి పట్టం కట్టింది

వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తా

ఎంపీ అర్వింద్



**జగిత్యాల, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బీఆర్ఎస్ నేతల లాగా తాను కబ్జాలు చేయనని, లంచాలు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వనని, నాలుగు పైసల అవినీతి కూడా నామీద లేదని, ఉండదని నిజామాబాద్

..మిగతా 2లో

## రూ.135 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్..

తొమ్మిది మంది అరెస్టు!

## హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య నియామకం



ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ

11

# పొన్నాలకు సిగ్గుండాలి



పీసీసీ చీఫ్‌గా 40 వేల ఓట్ల తేడాతో ఓడారు

పొన్నాల పార్టీకి క్షమాపణలు చెప్పి.. తక్షణమే తన రాజీనామా ఉపసంహరించుకోవాలి

పొన్నాలను పట్టించుకోవాల్సిన పని లేదు

యాభై శాతం సీట్లు కొలిక్కివచ్చాయి

మిగిలినవి తొందర్లోనే ఖరారు చేస్తాం

ఆరు గ్యారెంటీలకు తోడుగా ప్రజాస్వామ్యం అనే గ్యారంటీ ఇస్తున్నాం

నూటికి నూరుశాతం కాంగ్రెస్‌దే ప్రభుత్వం: రేవంత్ రెడ్డి

వివరాలు.. 11లో

### మంచిమాట

సంపదలన్నింటిలోనూ ఆధ్యాత్మిక సంపదే ఉన్నతమైనది. దాన్ని కాంక్షించేవాడు కామం, క్రోధం, లోభం, మోహం, అసూయ, ద్వేషాలను అసురగుణాలకు దూరంగా ఉండాలి.

శుభోదయం

## స్వదేశానికి భారత పౌరులు



ఇజ్రాయెల్ నుంచి భారత్‌కు తొలి బ్యాచ్..!

ఆ సైరన్ల శబ్దం ఇంకా చెవుల్లో మార్మోగుతోంది..

మమ్మల్ని క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

2

## గాజా స్ట్రిప్‌పై నిప్పుల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

అక్కడి ప్రజల్ని దారుణంగా హతమర్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్‌పై నిప్పుల వర్షం కురిపిస్తోంది. వైమానికి దాడులతో గాజా నగరాన్ని ధ్వంసం చేస్తోంది. ఇప్పటికే గాజాను అన్ని వైపుల నుంచి ఇజ్రాయిల్ దిగ్బంధించింది. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 1200 మంది ఇజ్రాయిలీలు ప్రాణాలు కోల్పోగా, 150 మంది హమాస్ మిలిటెంట్లకు బందీలుగా చిక్కారు. మరోవైపు ఇజ్రాయిల్ దాడుల్లో గాజాలోని 1500 మంది వరకు చనిపోయారు. ఇదిలా ఉంటే హమాస్‌ను పూర్తిగా భూస్థాపితం చేసేందుకు ఇజ్రాయిల్ సమాయత్తం అవుతోంది. దీంతో పాటు గాజాలో ఉన్న బందీలను విడిపించేందుకు భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఉత్తర గాజాను 24 గంటల్లో ఖాళీ చేయాలని పాలస్తీనా వాసులకు వార్నింగ్ ఇచ్చింది. అయితే పాలస్తీయన్లలో చాలా మంది ఇప్పుడు దక్షిణాన ఉన్న ఈజిప్ట సరిహద్దులకు వెళ్తున్నారు. అయితే 1.2 మిలియన్ల జనాభా ఉన్నఉత్తర గాజా నుంచి వలస వెళ్లడం అసాధ్యమని ఐక్యరాజ్యసమితి చెప్పింది, ఈ ఆదేశాన్ని రద్దు చేసుకోవాలని ఇజ్రాయిల్‌కి పిలుపునిచ్చింది. యూఎన్ ప్రకారం 4,23,000 మంది ఇప్పటికే తమ ఇళ్లను విచిపెట్టారని నివేదించింది. మరోవైపు హమాస్ ఉగ్రవాదులు ఉత్తర గాజాను ఖాళీ చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దాడుల్ని తిప్పి కొట్టేందుకు శుక్రవారం గాజా నుంచి వందలాది రాకెట్లను ఇజ్రాయిల్ వైపు ప్రయోగించారు. ఇప్పటి వరకు జరిగిన యుద్ధంలో 258 మంది సైనికులను కోల్పోయినట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడించింది. అయితే ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత ఉండే గాజా స్ట్రిప్‌లో నేలపై నుంచి ఆపరేషన్ చేయడం ఇజ్రాయిల్ బలగాలకు సులువు కాదు. హమాస్ దాడిలో ప్రతీకారేచ్ఛతో ఉన్న ఇజ్రాయిలో 3 లక్షల మంది రిజర్వ్ ఆర్మీని సమీకరించింది. ఏ క్షణాల యుద్ధం మరిన్ని ప్రాంతాలకు పాకుతుందో అని ప్రపంచం బయపడుతోంది. ఇప్పటికే ఇజ్రాయిల్ పైకి సిరియా, లెబనాన్ నుంచి మిలిటెంట్లు దాడులు చేస్తున్నారు. ఈ దాడుల్ని తిప్పికొడుతూ.. గురువారం సిరియాలోని డమాస్కస్, అలెప్పో విమానాశ్రయాలపై ఇజ్రాయిల్ దాడులు చేసింది.

## ఘర్షణలతో ఎవరికీ ప్రయోజనం ఉండదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 : నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వివాదా లు, ఘర్షణలతో ఎవరికీ ప్రయోజనం ఉండదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. శాంతి, సౌభ్రాతృత్వానికి ఇదే సమయమని.. మానవ అవసరాలు తీర్చే విధానాలతో కలసిక ట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీ20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సు ప్రారంభోపన్యాసం చేసిన మోదీ.. అంతర్జాతీయ విశ్వాసాని కి ఉన్న అడ్డంకులను తొలగించుకోవాలన్నారు. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య భీకర పోరు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దశాబ్దాల క్రితం (2001లో) భారత పార్లమెంటుపై జరిగిన దాడిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్.. వేల మంది అమాయక పౌరుల ప్రాణాలను కోల్పోయిందన్నారు. ఉగ్రవాదం అనేది ఎంత పెద్ద సవాల్ అనే విషయాన్ని ప్రపంచం ఇప్పుడు గుర్తిస్తోందన్నారు. ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా, అది మానవాళికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. యావత్ ప్రపంచం ఉగ్రవాదంతో అతలాకుతలమైనప్పటికీ, దాని ఏకరూప నిర్వచనంపై మాత్రం ఇప్పటికీ ఒప్పందం జరగలేకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న ఘర్షణలు, వివాదాలతో ఎవ్వరికీ ప్రయోజనం ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మానవాళి ముందున్న సవాళ్లకు విభజన ప్రపంచం పరిష్కారం చూపదన్నారు. ఇజ్రాయెల్-హమాస్ల మధ్య జరుగుతోన్న భీకర యుద్ధం వేళ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు..

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా, యూరప్‌లోని పలు దేశాలు ఇజ్రాయిల్‌కి మద్దతు తెలుపుతుండగా.. ఇరాన్, సౌదీ, సిరియా, లెబనాన్ వంటి ముస్లిం, అరబ్ రాజ్యాలు ప్రత్యేక పాలస్తీనాకు, హమాస్‌కి మద్దతుగా నిలుస్తున్నాయి. ఇజ్రాయెల్, మిలిటెంట్ గ్రూప్ హమాస్ మధ్య ఉద్రిక్తతలు పెచ్చుమీరడంతో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా దేశ రాజధానిలో అలజడులు రేగే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారంతో ఢిల్లీలో హైఅలర్ట్ ప్రకటించారు. ప్రార్థనల అనంతరం ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా నిరోధించేందుకు సమస్యాత్మక ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించారు. మరికొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనూ భద్రతా సంస్థలు అప్రమత్తం చేశాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు, సిబ్బంది, టూరిస్టులకు భద్రతను పెంచాలని మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గోవా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను అలర్ట్ చేశారు. ఇజ్రాయెల్లో హింస ప్రజ్వరిల్లడంతో యూధులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలు దేశాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. మరోవైపు ఆపరేషన్ అజయ్లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలిస్తున్న తొలి విమానం భారత్‌లో శుక్రవారం ల్యాండయింది. ఈ విమానంలో ఇజ్రాయెల్ నుంచి తరలివచ్చిన 211 మంది భారతీయులు స్వదేశంలో అడుగుపెట్టారు. ఇక ఇజ్రాయెల్, హమాస్ మిలిటెంట్ల మధ్య అయిదు రోజులుగా సాగుతున్న భీకరదాడుల్లో ఇప్పటివరకూ 3,000 మందికిపైగా మరణించారు.

## మంత్రి వేముల మాతృమూర్తి భౌతిక కాయానికి సీఎం నివాళులు

(మొదటిపేజీ తరువాయి)

మంజులమ్మ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సీఎం కేసీఆర్ శుక్రవారం ఉదయం ప్రగతిభవన్ నుంచి వేల్పూర్‌కు చేరుకున్నారు. మంత్రి వేముల మాతృమూర్తి మంజులమ్మ (77) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. మంజులమ్మకు గతంలో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ జరిగింది. ఆ తర్వాత కోలుకున్నప్పటికీ మళ్లీ ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందారు.

### వేముల మంజులమ్మ నివాళులర్పించిన ఎంఎల్‌సి కవిత

రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ మృతిపట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం ప్రకటించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరులో మంత్రి కుటుంబసభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంజులమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

# తెలంగాణ ఎన్నికలపై ఇసి ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, అక్టోబర్ 13 (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికలపై కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. ఎన్నికల కోడ్ అమలవుతున్న అక్టోబర్ 9 నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీగా నగదు పట్టుకున్నారు. దాదాపు 20 నుండి 25కోట్లకు పైగా సీజ్ చేశారు. షెడ్యూల్ విడుదల అయిన నాలుగు రోజుల్లోనే కోట్లాది రూపాయలు పట్టుబడటంతో ప్రత్యేక నిఘా పెట్టింది. ఎన్నికల నాటికీ డబ్బు పంపిణీ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉండటంతో ప్రత్యేక బలగాలను తెలంగాణ రాష్ట్రానికి సీఈసీ పంపించింది. మరోవైపు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ సీపీ మినహా అన్ని పోస్టులకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పంపిన ప్యానల్ నుంచి అధికారులను ఈసీ ఎంపిక చేసింది.

యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ కలెక్టర్‌గా ఆశీష్ సంగ్వాన్, రంగారెడ్డి కలెక్టర్‌గా భారతీ హోలీకేరి, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతం, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా నియామకం అయ్యారు. నారాయణపేట ఎస్పీగా యోగేష్ గౌతమ్, కిరణ్ ప్రభాకర్ భూపాలపల్లి ఎస్పీ,. రాహుల్ హెగ్డే సూర్యాపేట ఎస్పీగా నియమితులు అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. నవంబరు 30న పోలింగ్, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. కొందరు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఇతర పార్టీలపై వేధిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సమీపిస్తున్న ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి.

జనగామ కలెక్టర్ శివలింగయ్యపై ప్రతిపక్ష నేతలు సీఈఓకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్, సీపీఎం, వైఎస్సార్‌టీపీతో పాటు ఇతర నాయకులు ఫిర్యాదు చేశారు. మరో ఇద్దరు కలెక్టర్లపైనా ఆన్‌లైన్‌లో కంప్లైంట్స్ అందాయి. అధికార బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్‌ను బదిలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. సురేష్ కుమార్ నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సన్మానించి ఫొటోలు దిగిన తీరును ఫిర్యాదుకు జత చేశారు. జిల్లాలో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. డీజీపీ అంజనీ కుమార్‌పై కూడా నేరుగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి ఉన్నతాధికారులపై ఊహించని స్థాయిలో ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల సంఘం 20మంది అధికారులపై వేటు వేసింది. మిగిలిన జిల్లాలు, నియోజకవర్గాల నుంచి ఆ అధికారి మాకొద్దంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని లేఖలు ఇస్తున్నారు. సీఈఓను కలిసి ఫిర్యాదు చేయడమే కాకుండా ఈసీకి కూడా డైరెక్ట్ మెయిల్స్? పంపుతున్నారు. ఇప్పటి వరకు కలెక్టర్లు, ఎస్పీలు, కిందిస్థాయి ఆఫీసర్లపై భారీగా ఫిర్యాదులు చేశారు. ఈసీ సడెన్‌గా ఇరవై మంది అధికారులను బదిలీ చేయడంతో రాష్ట్ర అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాంగ్రెస్, బీజేపీ మిగతా అన్ని పొలిటికల్ పార్టీలు రాష్ట్ర అధికార యంత్రాంగంపై ఫిర్యాదులు చేశాయి. గులాబీ పార్టీకి అనుకూలంగా కొందరు అధికారులు పనిచేస్తున్నారని, డబ్బు, మద్యం పంపిణీని గత ఉప ఎన్నికల్లో నివారించలేకపోయారని ఫిర్యాదు చేశాయి. పార్టీల నేతలు, ఇతరులు ఈమెయిల్స్ ద్వారా అధికారులపై ఈసీకి ఫిర్యాదులు పంపారు. తెలంగాణలో కొందరు అధికారులు బీఆర్‌ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కొందరు అధికారులు కాంగ్రెస్ అభిమానులను, కార్యకర్తలను వేధిస్తున్నారని అటువంటి వారికి మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ డీజీపీని తొలగించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీ అభిమానులను బెదిరిస్తున్నారని , నిఘా పెడుతున్నారని ఆరోపించారు. అరవింద్ కుమార్, జయేష్ రంజన్ లాంటి అధికారులు వ్యాపారులను బీఆర్‌ఎస్ కు చందాలు ఇమ్మంటూ బెదిరిస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్‌కు షాక్

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడేందుకు ప్రయత్నిస్తే కనీసం ఒక్కసారి కూడా బదులు ఇచ్చిన సందర్భం లేదన్నారు. అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలో కీలకమైన ఇంజనీర్‌గా పనిచేస్తున్న సమయంలో, అప్పటి జాతీయ నాయకులు పీవీ నరసింహారావు పిలుపుతో కాంగ్రెస్‌లో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా చేరానని, నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల కార్యకర్త నుంచి తెలంగాణ రాష్ట్ర తొలి పిసిసి అధ్యక్షుడి వరకు కీలక పదవులను చేపట్టినట్లు చెప్పారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, సుమారు 12 సంవత్సరాల పాటు మంత్రిగా తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడిగా పని చేసినట్లు లేఖలో ప్రస్తావించారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తీవ్రంగా కలిసివేశాయని, 2015లో పిసిసి అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించినా, దాదాపు 9 ఏళ్లు ఏలాంటి పదవి ఇవ్వకపోయినా పార్టీ కోసం పని చేశానన్నారు. 2014లో దేశవ్యాప్తంగా పార్టీ ఓటమిపాలయితే, తెలంగాణ ఓటమికి తనను బలి చేశారన్న పొన్నాల, అదే 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడకపోయినా ఆనాటి నాయకత్వంపై చర్యలు తీసుకోలేదని, పైగా పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. తాను పార్టీ సిద్ధాంతాల ప్రకారం బడుగు బలహీన వర్గాలు అంశాలను ఎత్తిచూపడం, పార్టీ బలోపేతానికి తన వంతుగా అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నానని చెప్పారు. ఎంత మంది ఎన్ని రకాలుగా తనపై మాట్లాడిన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు పొన్నాల దూరంగా ఉంటూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే సమయంలో పొన్నాల తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. జనగామ నుంచి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి టికెట్ కేటాయిస్తారని ప్రచారం జరగడంతో పొన్నాల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పొన్నాల రాజీనామాతో జనగామ కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. పొన్నాలతో పాటే ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీని వీడే అవకాశాలు ఉన్నాయి. తన క్యాడర్‌తో చర్చించాకే పొన్నాల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకుడిగా పొన్నాల లక్ష్మయ్య బలమైన ముద్ర వేశారు. పొన్నాలను బీఆర్‌ఎస్‌లో చేర్చుకునేలా బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పథకం రచిస్తున్నారు. పొన్నాల బీఆర్‌ఎస్‌లో చేరితే జనగామ, తెలంగాణ రాజకీయాలు అనూహ్య మార్పుకు నాంది కాబోతున్నాయి. పొన్నాల బీఆర్‌ఎస్ పార్టీలో చేరితే.. పొన్నాలకు ఉన్న ఓటు బ్యాంకు బీఆర్‌ఎస్ వైపు మళ్లి కాంగ్రెస్ పార్టీకి నష్టాన్ని చేకూర్చే ప్రమాదం ఉంది. జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు సులువు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నిలబెట్టకుండా పొన్నాలనే అభ్యర్థిగా నిలబెట్టే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. జనగామ నియోజకవర్గంలో బీసీ కమ్యూనిటీ అధికంగా ఉంటుందని ఇందులో భాగంగానే పొన్నాలను బీఆర్‌ఎస్ తరపున అసెంబ్లీ బరిలో నిలిపే అవకాశాలు ఉన్నాయని మరో ప్రచారం జరుగుతోంది.

## మెదక్ ఆత్మగౌరవాన్ని డబ్బుతో కొనలేరు

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం పూర్తి చేసుకున్నామని, మెడికల్ కళాశాల తెచ్చుకున్నామని, మెదక్‌కు రైలు తెచ్చుకున్నామన్నారు. పాపన్నపేట మంజీర తీర ప్రాంత రైతులకు సింగూరు నీళ్ల కోసం హైదరాబాద్ వచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ రోజు నీళ్ల కోసం హైదరాబాద్ రాలేదని, సీఎం కేసీఆర్ సింగూర్ జలాశయాలను మెదక్‌కే పరిమితం చేయడం వల్ల సంవత్సరానికి రెండు పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గణపురం వనదుర్గా ప్రాజెక్టు ఆధునికీకరణ జరిగిందని, కాలువల లైనింగ్ పూర్తి చేశామని, ప్రాజెక్టు ఎత్తు పెంపు ప్రక్రియ జరుగుతుందన్నారు. వ్యవసాయమే దండగ అన్న రోజులు పోయి వ్యవసాయం అంటే పండగ అన్న రోజులు వచ్చాయన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టన కంటి వెలుగు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ పొరుగు రాష్ట్రాలు, కేంద్రం అనుసరిస్తున్నాయంటే ఆలోచన చేసుకోవాలన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెష్ పార్టీని మనస్పూర్తిగా వీడి బిఆర్ఎస్‌లో చేరుతున్నానన్నారు. తమ కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీకి మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసిందని గుర్తు చేశారు. అనేకసార్లు ఎమ్మెల్యే టికెట్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తనను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెవులు ఉన్నాయి కానీ కళ్లు లేవని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో నాయకులు ఏ విధంగా పని చేస్తున్నారనేది చూడకుండా గాంధీభవన్ నుండే చెప్పిన మాటలు విని టికెట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు సోములు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల ఛైర్మన్ బాలా గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఈటల రెండు చోట్ల పోటీ

(మొదటిపేజీ తరువాయి)

రాజేందర్ రెండు చోట్ల పోటీ చేస్తానని చెబుతున్నాడు. మతతత్వ పార్టీలకు, భూ కబ్జాలకు పాల్పడే పార్టీలకు అధికారం ఇవ్వొద్దని కోరారు. ఆంధ్రానేతలపై మరో సారి మంత్రి గంగుల కమలాకర్ విరుచుకపడ్డారు. వైఎస్ షర్మిల, కేఏ పాల్, కేవీపీ రామచందర్ రావు, కిరణ్ కుమార్ రెడ్డిలకు తెలంగాణాలో ఏం పని అంటూ ప్రశ్నించారు. వారిని అసలే నమ్మొద్దని బీజేపీ ముసుగులో వచ్చి తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలుపాలని చూస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ ఎంపీ, బీజేపీ నేత బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలను పట్టించుకోమని తేల్చి చెప్పారు.

## స్వదేశానికి భారత పౌరులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 : ఇజ్రాయెల్ సేనలు, హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్లో చిక్కుకున్న భారతీయులను వెనక్కి తీసుకొచ్చే 'ఆపరేషన్ అజయ్' ప్రారంభమైంది. ఇందులో భాగంగా 200మందికి పైగా భారతీయుల్ని తీసుకుని టెల్ అవీవ్ నుంచి ప్రత్యేక విమానం శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ చేరుకుంది. యుద్ధ కల్లోలం నుంచి బయటపడి క్షేమంగా స్వదేశానికి చేరుకోవడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇజ్రాయెల్ నుంచి స్వదేశానికి వచ్చిన భారత పౌరులకు ఢిల్లీ ఎయిర్పోర్టులో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. వారిని ఆప్యాయంగా హత్తుకున్నారు. తొలి బ్యాచ్లో మొత్తం 212 మంది భారతీయులను వెనక్కి తీసుకున్నారు. వీరిలో కొందరు విద్యార్థులు కూడా ఉన్నారు. 'ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్' ఆధారంగా వీరిని స్వదేశానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా యుద్ధం సమయంలో ఎదుర్కొన్న భయానక అనుభవాలను వారు పంచుకున్నారు. 'అక్కడ సాధారణ పరిస్థితులనేవే లేవు. ఆ రోజు ఎయిర్ రెయిడ్ సైరన్ల మోతతో మేం నిద్రలేచాం. ఏం జరుగుతుందో తెలిసేలోపే కొన్ని చోట్ల రాకెట్ల వర్షం కురిసింది. దీంతో ఇజ్రాయెల్ అధికారులు మమ్మల్ని సమీపంలోని షెల్టర్లలోకి వెళ్లమన్నారు. ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. మేం బయల్దేరే సమయంలో కూడా సైరన్లు మోగుతూనే ఉన్నాయి. ఆ సైరన్ల మోత ఇంకా మా చెవుల్లో మార్మోగుతూనే ఉంది. ఆ భయానక పరిస్థితులను వర్ణించలేం. మమ్మల్ని క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని వారు తెలిపారు. భారత రాయబార కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇజ్రాయెల్లో దాదాపు 18వేల మంది భారతీయులున్నారు. వారిలో దాదాపు 14వేల మంది కేర్‌టేకర్లే. వీరితోపాటు విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, వజ్రాల వ్యాపారులు తదితరులున్నారు. వీరిని వెనక్కి తీసుకొచ్చేందుకు భారత్ 'ఆపరేషన్ అజయ్' ప్రారంభించింది. వీరి ప్రయాణ ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరించనుంది.

## కవితది లిక్కర్ బోర్డు రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. కవిత లిక్కర్ బోర్డులో ఘనురాలని, తాను పసుపు బోర్డు తీసుకుని వచ్చి రైతులకు ప్రయోజనం చేకూర్చానన్నారు. శుక్రవారం ఆయన మెట్‌పల్లిలో మాట్లాడుతూ దలారి వ్యవస్థను పెంచింది కాంగ్రెస్ అని, రాజకీయంగా కవిత తనను అందుకోలేరని అన్నారు. కవిత లిక్కర్ బోర్డు తెస్తే.. తాను పసుపు బోర్డు తీసుకువచ్చానని అన్నారు. పసుపు రైతుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నేత ఆచారి తదితరులు పాల్గొన్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తాళాలు తెరిపిస్తానని ఎంపి స్పష్టం చేశారు. ఇందూర్ పార్లమెంట్‌లో హుందాతనం రావాలని ధర్మపురి అరవింద్ అన్నారు. హయాంలో పసుపు బోర్డు రావడం శుభ పరిణామం అని అన్నారు. పసుపు బోర్డు ప్రకటనతో రైతులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. రైతుల శ్రేయస్సు, సామర్థ్యాలు మనకు ముఖ్యం అని మోదీ అన్నారు. పసుపు రైతుల ఉజ్వల భవిష్యత్ కోసం ఏమైనా చేస్తాం.. ఎంతవరకైనా వెళ్తాం అని ప్రకటించారు. పసుపు బోర్డు వల్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరుగుతుంది. అని తెలిపారు. కవిత.. కేసీఆర్ పేరు నిలబెట్టి లిక్కర్ బోర్డు తెచ్చారు. మోదీపై.. కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం. మోదీని ప్రపంచం కీర్తిస్తుంది. కేటీఆర్, కవిత ఉద్యమంలో లేరు. ఎక్కడి నుంచో వచ్చి పదవులు అనుభవిస్తున్నారు. రేపో మాపో కవిత జైలుకు వెళ్తుంది. మీ చెల్లెల కంటే ముందే కేటీఆర్ జైలుకు పోయినా ఆశ్చర్య పోనవసరం లేదు. కేటీఆర్ ప్రధాని గురించి మాట్లాడేముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. నిజామాబాద్ పార్లమెంట్ నుంచే మార్పు మొదలవుతుంది. పసుపు బోర్డు ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం. చాలా చోట్ల పసుపు రైతు సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఆశీర్వాద తీర్మానాలు చేస్తున్నారు. నిజామాబాద్‌లో జరిగే ప్రధాని సభకు పసుపు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నామని అర్వింద్ చెప్పుకొచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటన చేయడంతో ఇందూరు రైతుల కల నెరవేరిందన్నారు. పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు జిల్లా నుంచి ఢిల్లీ వరకు ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పసుపు రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. కానీ, రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రధాని మోదీ వారి ఆశలను నెరవేర్చారని చెప్పారు. పసుపు రైతులు అందరికీ ఈ బోర్డు ఉపయోగపడుతుందన్నారు. ఇందూరు ప్రజలు ఇచ్చే తీర్పుతో బీఆర్‌ఎస్ పునాదులు కదలనున్నాయన్నారు. సీఎం కేసీఆర్ తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పి బీజేపీకి పట్టం కట్టడం ఖాయం అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత లోక్‌సభ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. పసుపు రైతుల కోసం ప్రధాని మోదీ పసుపు బోర్డును ప్రకటిస్తే బీఆర్‌ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కేంద్రం రూ.లక్షల కోట్లను రాష్ట్రానికి ఇస్తే బీజేపీ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదని సీఎం కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. అవినీతి ఎక్కడ బయటపడుతుందనే భయంతో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల డీపీఆర్‌లను రాష్ట్రం కేంద్రానికి పంపడం లేదని ఆరోపించారు. ఎన్నికల కోసమే పాలమూరు పథకం విషయంలో కేసీఆర్ హడావిడి చేస్తున్నారనిఆరోపించారు. ప్రాజెక్టు పనులు పూర్తికాకముందే ట్రయల్‌రన్ చేపట్టి రైతులను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఏ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయని కేసీఆర్.. ఎన్నికలు వచ్చినప్పుడు వరాలు ప్రకటించి మాయ చేస్తుంటారని ధ్వజమెత్తారు.

## బీఆర్‌ఎస్ సీఎం అభ్యర్థి కేసీఆరే..

హైదరాబాద్, అక్టోబర్ 13 (మనం న్యూస్): తెలంగాణలో 40 చోట్ల అభ్యర్థులే లేని కాంగ్రెస్.. 70 చోట్ల గెలుస్తామని ఆ పార్టీ నాయకులు ఎలా చెబుతారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ శుక్రవారం మీడియాతో చిట్చాట్ చేశారు. బీఆర్‌ఎస్ సీఎం అభ్యర్థి కేసీఆర్ అని మంత్రి కేటీఆర్ చిట్‌చాట్‌లో అన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీల సీఎం అభ్యర్థి ఎవరో చెప్పగలరా అని ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చిన వారికే కాంగ్రెస్ టికెట్లు దక్కుతున్నాయి. కూకట్‌పల్లి సీటు కోసం రూ.15 కోట్లు అడిగారని ఓ కాంగ్రెస్ నేత చెప్పారు. నేను చెప్పినట్టే కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోంది. ఇప్పటికే రూ.8 కోట్లు కొడంగల్ చేరినట్టు సమాచారం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

### 100 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం..

కేసీఆర్ వంద నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారని కేటీఆర్ తెలిపారు. జీహెచ్ఎంసీ, సిరిసిల్ల, కామారెడ్డిలో నేను ప్రచారం చేస్తాను. ఎన్నికల నిర్వహణలో ఈసీ స్వతంత్రంగా పని చేస్తుందని భావిస్తున్నా. అధికారుల బదిలీలను సాధారణ బదిలీలుగానే చూస్తాం. హుజురాబాద్లో కూడా మేమే గెలుస్తాం. ఈటల రాజేందర్ 50 చోట్ల పోటీ చేసినా, షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

### పొన్నాల బీఆర్ఎస్లో చేరుతానంటే రేపే వెళ్లి ఆహ్వానిస్తా..

రాహుల్ గాంధీ లీడర్ కాదు.. రీడర్ అని కేటీఆర్ విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్లో చేరుతానంటే రేపే వెళ్లి ఆహ్వానిస్తాను. త్వరలో చాలా మంది ప్రముఖులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీ భవన్లో తన్నుకుంటారు. కాంగ్రెస్లో సీఎం పదవికి ఇద్దరి మధ్య అంగీకారం కుదిరినట్టు సమాచారం ఉందన్నారు.

### బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం..

అమిత్ షా అబద్ధాలకు హద్దే లేదని కేటీఆర్ మండిపడ్డారు. బీజేపీని వారి నాయకత్వమే సీరియస్గా తీసుకోవడం లేదు. బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం. బీజేపీ సింగిల్ డిజిట్కే పరిమితమవుతుంది. బీజేపీతో స్నేహముంటే మోదీని ఎందుకు తిడుతాం. మేం ప్రతీకార రాజకీయాలు చేయడం లేదు. రేవంత్ అక్రమాలపై ఐటీ, ఈడీ సోదాలు ఎందుకు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.

### లోకేష్ ట్వీట్ బాధ కలిగించింది..

చంద్రబాబు ఆరోగ్యంపై లోకేష్ ట్వీట్ బాధ కలిగించిందని కేటీఆర్ పేర్కొన్నారు. కుమారుడిగా తండ్రి ఆరోగ్యంపై ఆందోళన ఎలా ఉంటుందో తెలుసు. కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో నాకూ ఆందోళన కలిగింది. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలనే ఇక్కడ ఆందోళనలు వద్దంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పోలీస్ బందోబస్తుకు ప్రణాళిక సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, అక్టోబర్ 13, (మనం న్యూస్ ప్రతినిధి): సాధారణ ఎన్నికల్లో పోలైన ఓట్లను లెక్కించేందుకుగాను కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన గదులను సిద్ధం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భా





గంగా శుక్రవారం కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పరిధిలోని ఇందూర్ కళాశాలను పోలీస్ కమీషనర్ శ్వేతతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గానికి స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు డి బ్లాక్, హుస్నాబాద్ నియోజకవర్గానికి స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు సి బ్లాక్, గజ్వేల్ నియోజకవర్గానికి స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు ఇ బ్లాక్, దుబ్బాక నియోజకవర్గానికి స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు ఏ బ్లాక్‌లను పరిశీలించి ప్రక్రియకు అనుగుణంగా ఆయా బ్లాక్‌లలో గదులను సిద్ధం చేయాలని మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా



రు. వాహనాల పార్కింగ్, బ్లాక్‌ల వారీగా ఏర్పాటు చేయాలని, కళాశాల ఆవరణలో ఏర్పాట్లు సరి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు బ్లాక్‌ల వారీగా కళాశాల ఆవరణ చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అర్బన్ మండల తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రక్రియ పూర్తయ్యే వరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌ఓలు గరిమా అగ్రవాల్, రమేష్ బాబు, బన్సీలాల్, సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, ఇందూర్ కళాశాల ప్రిన్సిపల్ వి.పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ పేరుతో దళితబంధు నిలిపివేయడం సరికాదు

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



మిరుదొడ్డి, అక్టోబర్ 13, (మనం న్యూస్): ఎన్నికల కోడ్ పేరుతో దళితబంధు పథకాన్ని నిలిపివేయడం సరికాదని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మానకొండూరు, జనగామ నియోజకవర్గాల్లో దళితబంధు యథావిధిగా అమలవుతుంటే దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం ప్రజాప్రతినిధులు అడ్డుకోవడం సరికాదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో దళితబంధు పథకం అమలుకాకపోతే ఉద్యమం తప్పదన్నారు. దళితులకు దళితబంధు పథకం యథావిధంగా అమలయ్యేలా స్థానిక ఎంపి, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కేరింగ్ సిటిజన్ కలెక్టివ్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, బాల్‌నర్సు, రాజుతోపాటు తదితరులు ఉన్నారు.

## భోజనం నుంచి లేపి ఆంక్షలు విధించిన పెద్దలు



చేర్యాల, అక్టోబర్ 13, (మనం న్యూస్): పెద్దమనుషులుగా కొం దరు చలామణి అవుతూ శుభకార్యానికి పిలిచి భోజనం పెట్టి ఆ భోజనం నుంచి లేపి ఆంక్షలు విధించిన సంఘటన చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఆకునూరు గ్రామానికి చెందిన కంతుల నరసింహులు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పెద్ద మనుషులుగా చలామణి అవుతూ తనకు తన కు టుంబానికి ఆంక్షలు విధిస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని స్థానిక చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కులవృత్తిల కంకణం కోసం వెళ్తే కుల బహిష్కరణ చేస్తున్నారని, తన వ్యవసాయ పనులకు ఎవరు కూడా వెళ్లవద్దని, శుభకార్యాంలో భోజనం పెట్టి తిరిగి వెళ్లగొడుతున్నారన్నారు. అంతేకాకుండా తన ఇంట్లో ఏ శుభకార్యం చేపట్టినా ఎవరు వెళ్లవద్దని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 13, (మనం న్యూస్): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన 25 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సి.హెచ్. విజయేందర్‌రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి సయ్యద్ షౌకత్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోషన్‌లు పొందిన ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేయాలని, బాధ్యతతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం నిరంతరం పాటుపడాలని, విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుదాస్, నర్సింహారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొనమల్ల రాములు, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మొహినొద్దీన్, విష్ణువర్ధన్, జానకిరాములు, పద్మయ్య, రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యానారాయణ, రాంరెడ్డి, నర్సింహారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

- కలెక్టరేట్‌లో సెల్ఫ్ ఆటోమేటెడ్ బిపి చెకప్ మిషన్ ఏర్పాటు
- బిపి పరీక్షించుకున్న కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



సిద్దిపేట, అక్టోబర్ 13, (మనం న్యూస్ ప్రతినిధి): మన ఆరోగ్యం మన చేతుల్లోనే దాగి ఉందని, నిత్యం మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, జీవన విధానాల ద్వారా ఆరోగ్యాన్ని మెరుగ్గా కాపాడుకోగలమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆటోమేటిక్ బిపి చెకప్ మిషన్‌ను డిఎంహెచ్ఓ డా. కాశీనాథ్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించి స్వయంగా బిపి పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే కలెక్టరేట్‌లో సెల్ఫ్ ఆటోమేటిక్ బిపి చెకప్ మిషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా మంది బిపితో బాధపడుతున్నట్లు తెలియక అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృత్యువాత పడుతున్నారన్నారు. వీలైనప్పుడల్లా బిపి పరీక్ష చేసుకోవడం ద్వారా బిపి ఉన్నట్లయితే వెంటనే వైద్యుడి సాయంతో మందులు వాడి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నర్మెట్ట విద్యార్థుల ఎంపిక



నంగునూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంఒ గురువారం మెదక్ జిల్లా గోమారంలో నిర్వహించిన జోనల్ స్థాయి (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) వాలీబాల్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెట విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిలో 9వ తరగతి చదువుతున్న చేర్యాల వైష్ణవి, పదవ తరగతి విద్యార్థిని బందారం వర్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 19 నుండి 21 వరకు మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్‌లో జరగనున్న అండర్14 బాలికల విభాగంలో కూడా ద్వితీయ స్థానంలో నిలవడానికి 9వ తరగతి విద్యార్థిని పిల్లి శిరీష, బొజ్జపైని గుండెల్లి వైష్వి, ఏడవ తరగతి విద్యార్థిని పిల్లి శివానిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరంతా త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ దేశిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు క్యాతం రాజ్‌కుమార్ తెలియజేశారు. ఇందుకు వారికి చక్కటి శిక్షణ ఇచ్చిన పిఈటి క్యాతం రాజ్‌కుమార్‌ను, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ ఎంఈఓ దేశిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అజీజ్, ఎంపిటిసి బాబు, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువతకు మొండిచేయిచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి



చిన్నకోడూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్): నోటిఫికేషన్‌లు, ఉద్యోగ కల్పన విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు మొండిచేయిచ్చిందని భాజపా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధి సలేంద్రి గ్రామంలో 50 మంది యువత బిఆర్ఎస్ నుండి బిజేపిలో చేరారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై బీజేపి జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అవినీతికి, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్ మారిందని, భాజపా నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు కాదు, బిఆర్ఎస్ నుండే బీజేపిలోకే వలసల ప్రవాహం సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి జరుగుతుందని భావించిన యువత కాషాయ కండువా కప్పుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంటుందన్నారు. యువతకు బీజేపి పార్టీ అండగా ఉంటుందని, మరింతమంది బిఆర్ఎస్ నుండి బీజేపిలోకి రాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్శరాములు, నాయకులు నవీన్‌రెడ్డి, వేణు, శ్రీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

## టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ విద్యా కమిటీ ఛైర్మన్‌గా అశోక్ కుమార్



దుబ్బాక, అక్టోబర్ 13, (మనం న్యూస్): దుబ్బాక పట్టణ కేంద్రంలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీ విద్యా కమిటీ ఛైర్మన్‌గా ఎస్. అశోక్ కుమార్ నియమితులయ్యారు. స్కూల్‌లో దాదాపు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. దసరా సెలవుల సందర్భంగా శుక్రవారం చివరి పనిదినం కావడంతో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతి రోజు గంట పాటు చదువుకు కేటాయించే విధంగా చూసుకోవాలన్నారు. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గీత జనరల్ సెక్రటరీ పర్శరాములు, కమిటీ సభ్యులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ధర్మాజీపేట విద్యార్థులు ఎంపిక



దుబ్బాక, అక్టోబర్ 13, (మనం న్యూస్): రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ధర్మాజీపేట పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారు. అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో ధర్మాజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిఈటి నరేష్ తెలిపారు. గురువారం శివ్వంపేట మండలం గోమా రం ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అక్షయ, నందిని, హర్షిని విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 18వ తేదీ నుండి మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఎస్‌ఎంసి ఛైర్మన్, ధర్మాజీపేట కౌన్సిలర్లు విద్యార్థినిలను అభినందించారు.

## భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- ధర్మారంలో బిఆర్ఎస్ నుండి బిజేపిలోకి చేరికలు
- ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి, అక్టోబర్ 13, (మనం న్యూస్): బీజేపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల అధ్యక్షులు, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీని వీడి బిజేపి పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే రఘునందన్‌రావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ చేస్తున్న అరాచక పాలన గురించి యువకులు ప్రజలకు తెలియజేస్తూ బీజేపి పార్టీకి ఓటేసే విధంగా చూడాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలనతో ప్రజలు



తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిని వేధింపులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు, చేరిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పిట్ల రవి, యాదగిరి, గోపాల్, రవి, మహిపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణ, శంకర్, బిక్షపతితోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- మిరుదొడ్డి ఎస్ఐ నరేష్



మిరుదొడ్డి, అక్టోబర్ 13, (మనం న్యూస్) : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ సూచించారు. గురువారం రాత్రి మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాలు, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాల గురించి, వరకట్న వేధింపులు, ఆత్మహత్యలు, షీ టీమ్స్, డ్రైవింగ్ లైసెన్స్‌పై పాటల ద్వారా ప్రజలకు విన్నపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి యాదగిరి, ప్రజాప్రతినిధులు, పోలీస్ కళాబృందం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల జోనల్ లెవల్ మీటింగ్ ఉత్సవాలు



మిరుదొడ్డి, అక్టోబర్ 13, (మనం న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సెక్రటరీ నవీన్ నికోలస్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చెప్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో జోనల్ మీటింగ్ ఉత్సవాలను జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు చెందిన 12 గురుకుల పాఠశాలల నుండి 1020 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉజ్వల భవితకు కార్పొరేట్ తరహాలో గురుకుల పాఠశాలలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతతోపాటు శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ నిర్మల, ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్‌లు ధనలక్ష్మి, సుజాతతోపాటు తదితరులు ఉన్నారు.




## గీర్వాణి స్కూల్లో బతుకమ్మ సంబరాలు



చొప్పదండి, అక్టోబర్ 13, (మనం న్యూస్): పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో ఛైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ప్రదానోపాధ్యాయురాలు అందూర్తిలత ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయురాలు బతుకమ్మను తిరొక్క పూలతో పేర్చి బతుకమ్మ ఆటపాట పాడినారు. తెలంగాణ సాంస్కృతిక విద్యార్థులకు తెలిసే విధంగా సంబరాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సిరిపురం శ్రీనివాస్ ,కోడూరి నాగరాజు, ఉపాద్యాయురాలు సుమలత, కీర్తి ప్రియ, విజయలక్ష్మి, అక్షయ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ జగన్‌మోహన్‌రావు



మంచిర్యాల, అక్టోబర్ 13, (మనం న్యూస్): మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కే.జగన్ మోహన్ రావు శుక్రవారం మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ, స్ట్రాటజీ కమిటీ ఛైర్మన్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రేమ్ సాగర్ రావు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావు గెలుపు కోసం, పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు
- మళ్ళీ అవకాశం వస్తే ఇక్కడే పని చేస్తా
- సీపీ ఏవి రంగనాథ్







వరంగల్, అక్టోబర్ 13, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన బదిలీపై వెల్తున్న వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ కు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఈ ఎన్నికల సమయంలో అందరి తో కలివిడిగా ఉండే సీపీ రంగనాథ్ బదిలీకావటం కొంత ఇబ్బందిగా ఉందన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులకు సంబంధించిన డబ్బులు చిట్ ఫండ్ నుండి ఇప్పించేందుకు సీపీ చేసిన కషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, వరంగల్‌లో ప్రజలతో, మీడియాతో చాలా సింక్ అయ్యానని చెప్పారు. ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారంలో నేను ప్రజలకు దగ్గరయ్యానని అన్నారు. పేదలకు, బాధితులకు అండగా నిలవాలనే ఐడియాలజీ తో తాను పనిచేస్తానని, బలహీనంగా ఉన్న వాడిని బలవంతుడి నుండి కాపాడాల్సిన బాధ్యత పోలీసులకు లాండ్ ఆర్డర్ లో భాగంగా ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 11 గంటలు ప్రజల సమస్యలు, అధికారులతో ఫోన్ మాట్లాడిన రోజులు అనేకం ఉన్నాయని, మాభూమి సినిమా చిన్నప్పుడు చూసానని, ఇక్కడికి వచ్చాక మరో 2-3 సార్లు చూసానని గుర్తుచేసుకున్నారు. ఇక్కడ నిజ జీవితంలో భూ సమస్యలు చాలా చూసానని, భూ సమస్యలు చాలా బాధాకరమని, భూమికోసం ఎక్కడిదాకైనా కోట్లాడతారని, భూమికి మనిషికి మధ్య ఎమోషన్ ఉంటుందని చెప్పిన సీపీ వరంగల్ మీడియా చాలా సపోర్ట్ గా ఉండేదని అన్నారు. అధికారులు తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి, పవర్ ఉందని ఏదిపడితే అది చేస్తే ఇబ్బందులు ఉంటాయన్నారు. అన్యాయానికి చెక్ పెట్టాలని, లేకంటే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వరంగల్‌లో పని చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి రాజకీయ నాయకులు చాలా సపోర్ట్ చేశారని, మా అధికారుల పనితీరు బాగుందని కితాబునిస్తూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడైనా తప్పుడు కేసులు పెడితే సహించలేదనని, మర్డర్ కేసులో తప్పు చేయని వారికి శిక్ష పడితే పరిస్థితి ఏంటి ? వారి కుటుంబం ఆగం కావాల్సిందే కదా, అందుకే తప్పుడు కేసుల విషయంలో తాను బాధితులకు అండగా నిలిచానని చెప్పుకొచ్చారు. వివాదాల్లో పోలీసు అధికారులు వేలు పెట్టినా వదలలేదని, వారిపై కూడా చర్యలు తీసుకున్నానని అన్నారు. నాకు మళ్లీ అవకాశం వస్తే ఇక్కడ పనిచేయాలనుందని, ఇక్కడి ప్రజలు మంచివారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ దాసరి మురళీధర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ బోల్ల అమర్, క్లబ్ కార్యవర్గం, జర్నలిస్ట్ సంఘాల నేతలు దాసరి కష్ణారెడ్డి, బీఆర్ లెనిన్, గాడిపల్లి మధు, బొక్క దయాసాగర్, ఆర్వీ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, ఫొటో-వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హనుమకొండ ఏసిపి కిరణ్, సుబేదారి ఏసిపి కిరణ్ కుమార్, ఎస్ఐ సుమన్ తదితరులు హజరయ్యారు.

## మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బతుకమ్మ సంబరాలు

- ప్రారంభించిన డాక్టర్ అనితా రెడ్డి



బాలసముద్రం, అక్టోబర్ 13, మనం న్యూస్ : నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బొడ్డెమ్మ, బతుకమ్మ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనం అని ప్రకతిలోని పూలన్నింటిని ఒక దగ్గర చేర్చి బతుకు నిచ్చే అమ్మవారిని బతుకమ్మగా పేర్చి మహిళలు అ త్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే పండుగను సంస్థలోని మానసిక దివ్యాంగుల మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నా రు. పూలను దేవతగా కొలిచేది ఒక తెలంగాణ రాష్ట్రం లోనేనని అన్నారు. అనంతరం బతుకమ్మ ఆట పాటలు, కోలాట నత్యాలతో పిల్లలు, టీచర్స్‌తో పాటుగా డాక్టర్ అనితా రెడ్డి సందడి చేసారు. ఈ కా ర్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వాహకులు సుచరిత, వసుధ, హరిత, ఉమ, మానస, రాజేందర్ రెడ్డి సిబంది పిల్లలు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండలంలో విస్తృతంగా వైద్య శిబిరాలు
- ఏదిర పీహెచ్సీ వైద్యాధికారిణి భవ్యశ్రీ



వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 13, మనం న్యూస్ : ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదిరా వైద్యాధికారిణి భవ్యశ్రీ తెలిపారు. శుక్రవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో విస్తతంగా వైద్య శిబిరాలు నిర్వహించినట్లు వివరించారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో 56 మందికి, సూరవేడు కాలనీలో 43 మందికి, వెంగళరావుపేట గ్రామంలో 76 మందికి, పాలెం గ్రామంలో 39 మందికి, సూడిబాక గ్రామంలో 61 మందికి, నాయకుల గూడెం గ్రామంలో 54 మందికి, శ్రీరంగాపురం గ్రామంలో 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో తమ సిబ్బంది ద్వారా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మంచినీటి వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమ తెరల వాడకంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరాల్లో హెల్త్ సూపర్వైజర్లు, ఎంహెచ్ఎల్పిఎస్ లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నట్లు ఆమె వివరించారు.

## మావోయిస్టు కొరియర్లు అరెస్టు



వాజేడు, అక్టోబర్ 13, మనం న్యూస్ : ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్లను అదుపులోకి తీసుకొని శుక్రవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ నుండి వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ వివరాలు వెల్లడించారు. పోలీసు వారు ప్రకటన ద్వారా వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విశ్వసనీయమైన సమాచారంతో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ స్థానిక ఎస్సై చల్ల వెంకటేశ్వరరావు సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ టీం వన్ వారు ఉమ్మడిగా తేదీ అక్టోబర్ 12 నా 163 వ జాతీయ రహదారిపై వాహన తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు ఎటునాగారం నుండి వెంకటాపురం వైపు వెళుతూ పోలీస్ సిబ్బందిని చూసి వాహనాలు వెనక్కు తిప్పి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించి విచారించాగా. తీగారం గ్రామం జాఫర్గడ్ మండలం జనగామ జిల్లాకు చెందిన, కడారి యాదగిరి తండ్రి కొమరయ్య, కలకోట ప్రభాకర్ తండ్రి వెంకట్ నరసయ్య, శివరాత్రి పవన్ కళ్యాణ్ తండ్రి ఐలయ్య, ఎల్మకంటి మహేష్ తండ్రి నాగభూషణం, గా గుర్తించారు. ఈ నలుగురు వ్యక్తులలో కడారి యాదగిరి, కలకోట ప్రభాకర్ గత 25 సంవత్సరాల క్రితం పీపుల్ వార్ నక్సల్స్ పార్టీలో పనిచేసి పోలీసు వారి చేతిలో లొంగిపోయి జైలు శిక్ష అనుభవించి జనజీవన స్రవంతిలో ఉంటూ ప్రస్తుతం సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కు కొరియర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారని వెల్లడించారు. కాగా మావోయిస్టు పార్టీలో కొత్త వారి చేరికలు కొరకు పార్టీ ఆదేశాల మేరకు శివరాత్రి పవన్ కళ్యాణ్, ఎల్మకంటి మహేష్, కుమాయ మాటలు చెప్పి పార్టీలో చేర్పించుటకు తీసుకొని వెళ్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా వీరి దగ్గర కొన్ని పేలుడు సామాగ్రి సిపిఐ మావోయిస్టు పార్టీ సాహిత్య పుస్తకాలు, సెల్ ఫోన్లు ఉండగా వాటిని అదుపులో తీసుకొని వారి యొక్క ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, ఆ నలుగురిని కోర్టు వారి ఎదుట హాజరు హాజరపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చల్లా వెంకటేశ్వరరావు ప్రజలెవరు మావోయిస్టు పార్టీ కొరియర్లు చెప్పే మాయ మాటలు విని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎవరైనా అనుమానితులు గ్రామాలలో సంచరించినట్లయితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

- భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు



వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 13, మనం న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావునూ ఆశీర్వదించాలని భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే అభివద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో భద్రాచలంలో ఎటువంటి అభివద్ధి పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పు డు ఏనాడు అభివద్ధి ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భద్రాచలం ప్రాంతంలో ఎంతో కొంత అభివద్ధి సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దేశంలో ఎటువంటి అభివద్ధి జరగని విషయం అందరికీ తెలిసిందే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థికి శ్రీరామరక్ష అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులతో ఒరిగేదేమీ లేదన్నారు. ఆయా పార్టీలకు ఓటు వేయడం నిరుపయోగమన్నారు. సీఎం కేసీఆర్ నేతత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివద్ధిలో దూసుకుపోతుందన్నారు. గతంలో భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కుంజా సత్యవతి గెలిచి రాష్ట్రంలోనూ అదే పార్టీ అధికారంలో ఉండగా ఏమి అభివద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వాదాన్ని భుజాన ఎత్తుకొని ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ హయాంలోని అభివద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఓటు వేయడం ద్వారానే నియోజకవర్గంలో అభివద్ధి మరింత సాధ్యమవుతుందని తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రిని అడగగానే ఆ ఫైల్ పై ఆయన వెంటనే సంతకం చేశారని, ఈలోగా ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా ఆ ఫైల్ ఆగిందన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు తథ్యమన్నారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య రంగంలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ఉందని, గిరిజన సమస్యల పట్ల అవగాహన తనకు ఎక్కువగా ఉందన్నారు. గిరిజనుల అభివద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చానని, తనను ఈ దఫా ఆదరించాలని ఆయన కోరారు. అంతకుముందు మండల కేంద్రానికి సమావేశానికి వచ్చిన ఎమ్మెల్సీ తాతా మధు, తెల్లం వెంకట్రావు లకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు ఈ సందర్భంగా తాత మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తాతా మధు పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, చిడం రవికుమార్, అన్నం సాంబశివరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



నర్మెట్ట, అక్టోబర్ 13, మనం న్యూస్ : మండల కేంద్రంలోని కెఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందన్నారు. తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, పలు అభివద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరిగాయన్నారు. కుల వత్తులకు తెలంగాణ రాష్ట్రంలో పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, న్యాయవాది జల్లి సిద్దయ్య, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి శ్రీనివాస్, జెడ్పి కో ఆప్షన్ ఎండి గౌస్, రెండు మండలాల కన్వీనర్ పెద్ది రాజి రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రాముని శివరాజు, లింగం సుధాకర్, ఎంపీటీసీల అధ్యక్షుడు కళ్యాణ మురళి పాల్గొన్నారు.


## ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



హసన్‌పర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఈటెక్నో పాఠశాలలో గురువారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు కలిసి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో, దాండియా నత్యాలతో సందడిగా జరుపుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పూలని దేవతాగా కొలిచే సంస్కతి ఒక తెలంగాణలోనె ఉందని తెలిపారు. ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారని తొమ్మిది రోజులపాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సారంగపాణి, అన్వేష్, వెంకటేష్, అశోక్ రెడ్డి, రామ్ కుమార్ రెడ్డి, శశి కుమార్, హరీష్ కుమార్, శ్రీకాంత్, ప్రశాంత్, కళ్యాణి, వహీదా, సింధు, రూప దేవి, శ్వేతా రెడ్డి, శ్వేత, రాకేష్, మహేష్, శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న అక్షర ప్లానెట్ ప్రైవేట్ పాఠశాల

- సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నా పట్టించుకోని డిఈఓ
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 13, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని బతుకమ్మకు మరియు దసరా పండుగకు ఎనలేని సముచిత స్థానాన్ని ప్రభుత్వం కల్పిస్తున్న ఎలాంటి పండుగలకు ఇవ్వనని రోజులు సెలవులను ఇస్తూ తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన దసరా పండుగను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ సంఖ్యలో పండుగ సెలవులను ప్రకటిస్తుంటే మండల కేంద్రంలోని ప్రైవేట్ అక్షర ప్లానెట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ అక్షర ప్లానెట్ పాఠశాలలో తరగతులు నడిపిస్తున్నారని మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ కి చరావని ద్వారా ఫిర్యాదు చేశాను. ఫిర్యాదు పై మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాఠశాలకు వచ్చి విద్యార్థులను ఇంటికి పంపించేశారు. అనంతరం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. శుక్రవారం నుండి అనగా అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 25 వరకు దసరా పండగ సెలవులను ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలో దాదాపుగా 59 పాఠశాలలు నడుస్తున్నాయని, అందులో ప్రభుత్వ పాఠశాలలు శుక్రవారం 13 అక్టోబర్ నుండి సెలవులను ఇవ్వడం జరిగిందని కానీ అక్షర ప్లానెట్ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం మాత్రం ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కుతూ మాకు ప్రభుత్వ ఆదేశాలతో పనిలేదన్నట్లు నడుచుకుంటూ పండుగ సెలవు దినాలల్లో కూడా పాఠశాలలను కొనసాగిస్తున్నారని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు చుట్టంలా పనిచేస్తుందని జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించినప్పటికీ మండల కేంద్రంలోని అక్షర ప్లానెట్ ప్రైవేట్ పాఠశాల దారి సెపరేట్ అన్నట్లుగా ప్రభుత్వ ఆదేశాలు లెక్క చేయకుండా, సెలవులు పాటించకుండా యధావిధిగా పాఠశాలల నిర్వహిస్తున్నారు. పాఠశాలకు సెలవు ఇవ్వకుండా సెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల, జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అక్షర ప్లానెట్ ప్రవేట్ పాఠశాల పై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



పాలకుర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్ : మండలంలోని అయ్యంగారిపల్లీ గ్రామంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధులచికిత్స శిబిరన్ని శుక్రవారం నిర్వహించనైనది. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డా ఎం శశాంక్ రెడ్డి, మల్కాపుర్ పశువైద్యాధికారి డా ఎం అనేశ్ 72 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై రాజేశ్వర్ రావు గోపాలమిత్రలు, ఏ వెంకటయ్య సిహెచ్ సమ్మయ్య, ఆర్ సమ్మయ్య, బి మధుమో హన్, శ్రీకాంత్ గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

## బిజెపికి చెందిన 12 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



నర్సంపేట, అక్టోబర్ 13, మనం న్యూస్ : నర్సంపేట మున్సిపల్ ప రిధిలోని 24 వ వార్డు నుండి కాంగ్రెస్, భాజపా పార్టీలకు చెందిన 12 కు టుంబాలు శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. బిఆర్ఎస్ లో చేరినవారిలో మగ్రిపల్లి రవి, గద్ద రాజేష్, గద్ద కిట్టు, మేరుగు అన్వేష్, గద్ద చరణ్, గద్ద క్రాంతి, కల్లేపల్లి మధు, గంజి రణదీప్, నీరటి భానుకు మార్, బొచ్చు రాజేష్, దేవరకొండ ప్రవీణ్, అక్కల శివ ఉన్నారు. వీరిని ఒడిసిఎమ్ఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ పార్టీలోకి ఆహ్వానిం చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దార్ల రమాదేవి, నర్సంపేట టౌన్ యూత్ ప్రెసిడెంట్ రాయిడి దుష్యంత్ రెడ్డి, పెరుమాండ్ల రవి, బొల్లేపల్లి కమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యం

- ప్రజలంతా గులాబీ పార్టీ వైపే మొగ్గు
- సంక్షేమ పథకాలలో దేశానికే తెలంగాణ తలమానికం
- ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మంత్రి



సూర్యాపేట, అక్టోబర్ 13, మనం ప్రతినిధి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని పలు గ్రామాలలోని బూతులవారిగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 9 సంవత్సరాలలో బిఆర్ ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సిఎం కేసిఆర్ తక్కువ సమయంలోనే ఊహించని అభివృద్ధిని చేసి దేశంలోనే నెం 1 రాష్ట్రంగా తెలంగాణాను ముందుంజలో ఉంచారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చేయ్యని అభివృద్ధి కేసిఆర్ ప్రభుత్వం వల్ల సాధ్యమైందని, ఒక్కో గ్రామానికి బిఆర్ఎస్ హయంలో కోట్లాది రూపాయాల నిధులు వచ్చాయని గుర్తు చేశారు. రైతుల కోసం కేసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబీమా, బంధు, 24 గం. విద్యుత్‌తో అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని నింపారని, ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణ మాఫి చేయడం జరిగిందని, పట్టణాలకు తీసిపోని విధంగా పల్లెలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. 2014కు ముందు పాలన గురించి ప్రజలకు బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో వివరించాలని తెలిపారు. రాబోయే 46రోజుల్లో అన్ని విభేదాలను పక్కన పెట్టి గులాబి పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటిసి జీడి బిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసి తదితరులు పాల్గోన్నారు.



## పాల్వాయి రజినిని పరామర్శించిన మంత్రి

బిజెపి నాయకురాలు పాల్వాయి రజిని కూమారి కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, రాజా, చలపతిరావు, ఆయూబ్‌ఖాన్, శ్రీరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## సాముహిక ఫైలేరియా రక్త నమోనా సేకరణ



తిరుమలగిరి, అక్టోబర్ 13, (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని జంగాల కాలని, సుందరయ్యానగర్‌లలో వైద్య సిబ్బంది శుక్రవారం ఫైలేరియా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు వలన వ్యాధి బారిన పడతారని చెప్పారు. దోమ కుట్టడం వలన ఈ వ్యాధి బారిన పడతారని చెప్పారు. దోమ కుట్టడం వలన ఈ వ్యాధి చూపుతుందని ఎక్కువగా రాత్రి పూటనే దోమ కుడుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్యకేంద్రంలో ఉచితంగా వైద్యం చేయించుకొని మందులతో వ్యాధిని అదుపు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ల్యాబ్ టెక్నిషియన్ ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి



నడిగూడెం, అక్టోబర్ 13, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎం. ఏడుకొండలు అన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా రూ. 50వేలకు మించి నగదు తీసుకెళ్తే నగదు స్వాధీనం చేసుకుంటామని ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రతి ఒక్క వెహికల్‌ని తనిఖీ చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో ఎర్రయ్య, ఏఎస్ఐ జగన్, పోలీస్ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు



తిరుమలగిరి అక్టోబర్ 13, మనం న్యూస్: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో డబ్బు, మధ్యం సరఫరాకాకుండా మండల కేంద్రంలోని సూర్యాపేట, జనగాం, జాతీయరహదారిపై పోలీసులు శుక్రవారం వాహానాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ. ఎన్నికల కోడ్ నిబంధన ఉన్నందు నవ్వెవరు కూడా రూ. 50 వేలకు మించి డబ్బును తీసుకెళ్లకూడదని, మధ్యాన్ని సరఫరా చేయకూడదని, ప్రతి ఒక్కరు డబ్బులకు సంబంధించిన దసీదు పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. లేకుంటే ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందని పేర్కోన్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన కమీషనర్



తిరుమలగిరి అక్టోబర్ 13, మనం న్యూస్: పట్టణంలోని బతు కమ్మ ఘాట్ ప్రాంతాన్ని శుక్రవారం కమీషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో నిష్టగాబతుకమ్మ ఆటలాడే ప్రాంతంలో ఏలాంటి అసౌకర్యం కలు గకుండా వీధి దీపాలు, వేడుకల స్థలంలో భూమిని చదును చేసే పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## పోచంపల్లి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్, అక్టోబర్ 13, మనం న్యూస్: ఖాతదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పోచంపల్లి బ్యాంక్ ఖాతదారులందరికి రూ. లక్ష ప్రమాద బీమ సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయోగకరమైందని, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మెండు సైదిరెడ్డి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందగా మృతుని తల్లి జయమ్మకు రూ. లక్ష ప్రమాదబీమా చెక్కును బ్యాంక్ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ కిషన్ మాట్లాడుతూ. కష్టమర్లకు పోచంపల్లి బ్యాంక్ అందిస్తున్న సేవలకుగాను జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అవార్డును పొందడం జరిగిందని తెలిపారు. తమ బ్యాంక్ డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డిని చెల్లిస్తున్నట్లు, వ్యవసాయ చేతివృత్తులు, వ్యాపారస్తులకు అతి తక్కువ వడ్డీకే అవరాల మేర రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది క్రాంతి, మల్లికార్జున్, కవిత, శృతి, సైదులు, నీరజ్, ఇందుకూమార్, ప్రమీల, తదితరులు పాల్గోన్నారు.

## పేట జిల్లా ఎస్పీగా బికె రాహుల్ హెగ్డే



సూర్యాపేట అక్టోబర్ 13 మనం ప్రతినిధిః సూర్యాపేట జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) గా 2014 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన బికె రాహుల్ హెగ్డే శుక్రవారం నియమింపబడ్డారు. ఇక్కడ ఎస్పీగా విధులునిర్వహించిన రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ కావడం జరిగింది. ఆయన స్థానంలో రాహుల్ హెగ్డే నియమితులయ్యారు.

## హోర్డింగ్‌లకు కోడ్ వర్తించదా..!



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 10, మనం న్యూస్ :ఈ నెల 9న ఎన్నికల షేడ్యూల్ విడుదలైంది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషనర్ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 9 నుండి కోడ్ అమల్లోకి వస్తుందని ప్రకటన చేశారు.వెబ్ సైట్‌లో రాజకీయ నాయకుల పోటోలు, గోడల పైన రాతలు హోర్డింగ్‌లు, ప్లెక్సీలు, బ్యానర్లు తోలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రెండు రోజులు పూర్తి కావోస్తున్న మండల కేంద్రంలో కోన్ని ప్లెక్సీలు, గోడ రాతలు తిసివేసినప్పటికి అక్కడక్కడ గోడమిద రాతలు, పెద్ద హోడింగ్‌లు మాత్రం తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రజలు ఇదేంది ఎన్నికల కోడ్ వీళ్ళకు కోడ్ వర్తించదా?అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకోని పలు రాజకీయ నాయకుల హోడింగులను తోలగించాలని కోరుతున్నారు.

## రేపు కేంద్ర మంత్రి రాక



తిరుమలగిరి, అక్టోబర్ 13, మనం న్యూస్: ఈనెల 15న తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి బూత్ కమిటీ అధ్యక్ష సమావేశానికి కేంద్ర ఐటి శాఖ మంత్రి రాజీవ్ రానున్నారని ఎస్సీ నియోజకవర్గ ఇంచార్జ్ దీలిప్ కూమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జిల్లా ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు రవికూమార్, వెంకన్న, సాయిబాబా, దీన్‌దయాళ్, మహేందర్, సోమన్న, స్వామి, హన్మంత్, సాగర్, శంకర్, సంజీవరెడ్డీ, రమేష్, చిరంజీవి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 13, మనం న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వులను బేఖతరు చేస్తు శుక్రవారం తథాతంగా పాఠశాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విద్యార్థుల తల్లదండ్రుల నుండి వేల రూపాయాల ఫీజులు వసూలు చేస్తు ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని, వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు శ్రీకాంత్, నిక్షిత్, సంతోష్, జీవన్, వీరబాబు, తదితరులు పాల్గోన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 13, మనం న్యూస్: ఈ నెల 15వ తేదిన పట్టణంలోని కిరాణమర్చంట్ అసోసియేషన్ భవనంలో అండర్ 11, 15 ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒపెన్ చెస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి సతీష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చదరంగం ఆటల పట్ల పిల్లలలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటపై ఆసక్తి ఉన్నవారు 934753343, 8555008996 నెంబర్‌ను సంప్రదించాలని, ఇందులో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, షీల్డ్, సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటుగా నేడు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఉచిత చెస్ శిక్షణను కింగ్స్ చెస్ అకాడమీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## జీతాల కోసం ప్రభుత్వ ఆస్తుల అమ్మకం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 13, మనం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కోసం ప్రభుత్వ భూములను విక్రయించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం వివిధ పార్టీల నుండి కేసారం, తాళ్లకాంపాడు, కాసరబాద గ్రామాల కార్యకర్తలు బిజెపి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యి తొమ్మిదేళ్లు గడిచిన ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించలేకపోయారని, కేసారంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుకు 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి ఇక్కడి పేదలకు నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలనే అసమర్ధుడన్నారు. కేసిఆర్ లక్ష రూపాయాల రుణమాఫి అమలు చేసేలోపే అసలు తీసుకకున్న నగదుకు వడ్డీనే ఎక్కువైందని పేర్కొన్నారు. సూర్యాపేటలో భాజాపాను గెలిపిస్తే ప్రధాని మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లులేని నిరుపేదలందరికి ఇండ్లను నిర్మించి ఇచ్చే బాధ్యతతనేదనని హామి ఇచ్చారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం ప్రధాని మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయమని కొనియాడారు. పార్టీలో చేరినవారిలో చిత్తలూరి రాములు, ముత్తయ్య, సతీష్, వెంకటేష్, నాయకులు కర్నాటి కిషన్, శశిధర్‌రెడ్డి, బోర రమేష్, వెంకన్న, వీరేంద్ర, శివాజీ, నరేష్, సైదులు, జానీ గౌడ్, సాలయ్య పాల్గోన్నారు.

## విద్యతోపాటు క్రీడలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి



తుంగతుర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్: విద్యతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వానికి ఎంతో దోహద పడతాయని, గురుకుల పాఠశాల సోసైటి అడిషన్ కార్యదర్శి హన్మంత్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న 9వ జోనల్, స్పోర్ట్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడల్లో పాల్గొని ప్రతిభను కనబర్చాలని, క్రీడలు ఎప్పుడు స్నేహపూర్వక వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చదువులోని వత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బీమ్ సింగ్ నాయక్, ప్రిన్సిపాల్ శ్యామలత, యాకయ్య, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## గురువమ్మ మృతి బాధాకరం

- బొల్లం మల్లయ్య



నడిగుడెం, అక్టోబర్ 13, మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్ఎంపి వైద్యుడు గున్న వీరబాబు తల్లి గురువమ్మ మృతి చెందడంతో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతి ఎంతో బాధకరమని, మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బడ్డెటి చంద్రయ్య, ఉపేందర్, సుధాకర్, శ్రీను, జలీల్ అమోద్, శ్రీను, గంగరాజు, వీరబాబు, సతీష్, శివకృష్ణ, అప్పరావు, సైదులు, వెంకటేశం, జానీమియా, ఉదయ్, వీరేషం, రవి, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే గాదరికి హ్యాట్రిక్ విజయం



తుంగతుర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్: స్థానిక ఎమ్మెల్యే గా దరి కిషోర్‌కూమార్‌కు మూడవసారి గెలుపొంది హ్యాట్రిక్ విజయా న్ని సాధిస్తారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యక ర్తలతో మాట్లాడుతూ. ఈ నెల 15న మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాలులో జరిగే బూత్ ఇంచార్జ్‌ల సమావేశానికి కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 29న ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గోనే బహిరంగ సభకు ప్రతి బూ తు నుండి 200 మందికి తగ్గకుండా తరలివెళ్లాలని, పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డై రెక్టర్ గుడిపాటి సైదులు, ఆ పార్టీ నాయకులు రాములు గౌడ్, శ్రీశై లంయాదవ్, శ్రీనివాస్, దుర్గయ్య, వెంకటనారాయణగౌడ్, వెంక టేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గోన్నారు.

## ఛత్రపతి శివాజీ యూత్ నూతన కమిటీ



తిరుమలగిరి, అక్టోబర్ 13, (మనం న్యూస్): మండలంలోని తాటిపాముల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్‌ను శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేశారు. యూత్ వ్యవస్థాపక యూత్ అధ్యక్షులు బీసు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా అంకెర్ల రాజు, కార్యదర్శిగా కారుపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల ఉదయ్, కోశాధికారిగా రేగుల మనోజ్, సంయుక్త కోశాధికారి యామగాని సందీప్, సలహాదారునిగా అంబటి సోమశేఖర్, క్రీడాధికారిగా శివరాత్రి నవీన్, సాంస్కృతిక ఇంఛార్జి నక్క మహేష్‌లను సభ్యులను ఏక్రగీవంగా ఎన్నుకున్నారు.

## మహిళా మండలి సంఘ భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 13, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో మహిళా మండలి సంఘ భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. ఈసందర్భంగా మహిళలు అర్వపల్లి పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో మహిళలు వినతిపత్రాలు అందజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 50సంవత్సరాల నుంచి రెండున్నర గుంటలలో మహిళా సంఘ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఈభవనంలో మహిళలకు సంబంధించి విషయాలను మీటింగ్‌లను సమావేశం నిర్వహించారు. ఈమద్యకాలంలో కాస్త శిధిలావస్థకు చేరడంతో ఆభవనాన్ని గ్రామానికి చెందిన కొంత మంది కూల్చివేసి చదును చేశారు. అట్టి భూమిని అక్రమించి ఇతరులు వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు పోలీసులు వెంటనే తగు చర్యలు తీసుకొని స్థలాన్ని మహిళా సంఘానికే ఉండే విధంగా చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఆనంతరం గ్రామంలో కూల్చివేసిన స్థలం వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీలా చంద్రకళ, మాజీ సర్పంచ్ కందు అనితాదేవి, జీడి మల్లమ్మ, ఇందిరమ్మ, శ్రీరాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్‌గా ఇటీకాల చిరంజీవి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 13, (మనం న్యూస్): ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామాని కి చెందిన ఇటీకాల చిరంజీవి మండల కన్వీన ర్గా ఏకగ్రీవంగా ఎన్నికైరు. తన ఎన్నికకు సహ కరించిన ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధా సంఘాల సూర్యాపేట జిల్లా ఇంఛార్జి తూరుగం టి అంజన్నమాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ పాల్వాయి ఇంఛార్జి బాలయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




కరీంనగర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): స్థానిక కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటే విధంగా జరుపుకున్నారు. తంగేడు పువ్వు, గునుగు, గుమ్మడి పట్టుకుచ్చులు, బంతి పూవులు వంటి రకరకాల పూలతో విద్యార్థినీలు, ఉపాధ్యాయునిలు సృజనాత్మకంగా రకరకాల బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయినీలు విద్యార్థినిల మాతృమూర్తులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలతో, దాండియా, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అదే మన బతుకమ్మ పండుగ పూలనే దేవతగా భావించి పూజించే మన సంస్కృతి ఎంతో గొప్పదని తెలిపి, బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ అర్చన, డైరెక్టర్ దశరథం, శివకుమార్, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కొత్త శ్రీనివాస్‌రెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 13, (మనం న్యూస్): స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ చిగురుమామిడి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎస్సై రాజేష్ హాజరై రేకొండ - హుస్నాబాద్ జట్ల మధ్య జరిగే మొదటి మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు లేకుండా క్రీడాకారులు సమయస్ఫూర్తితో మెలగాలని ఎలక్షన్ కోడ్ ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ఈ టోర్నమెంట్‌ని సజావుగా జరుపుకోవాలని సూచించారు. పల్లెల్లోని యువతను క్రీడాకారులను ప్రోత్సాహిస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కొత్త శ్రీనివాస్ రెడ్డికి టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గీట్ల తిరుపతి రెడ్డి,నాగెల్లి రాజిరెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు పీచుసన్నీ, లడ్డు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఓఈ పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు



బెల్లంపల్లి అక్టోబర్ 13, (మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని సీఓఈ పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు గేమ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సిఓఈ బాలుర గురుకులంలో జోన్ 1 ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు జిల్లాల బాలురకు పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో నాలుగు జిల్లాల్లోని 11 బాలుర గురుకులాలకు చెందిన 935 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు గత 15 రోజులుగా శ్రమించి మైదానం తయారు చేసిన సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు. క్రీడల్లో గెలుపోటములు రెండింటిని ఒక పాఠంలా భావించాలని విద్యార్థులకు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బంగారు, రజత. కాంస్య పతకాలను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాహుల్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటు కోసం మంత్రులను కలిసిన జెఏసి ప్రతినిధులు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 13, (మనం న్యూస్): పీవీ జిల్లా ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జేఏసీ ప్రతినిధులు హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో మంత్రులను కలిశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, ఆర్థిక మంత్రి హరీష్ రావులను కలిసిన ప్రతినిధులు పివి జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని విషయాలు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత వివరిస్తామని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజిక సహాయకర్త వర్ధిని ప్రతినిధులు రవీందర్రావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అవినీతికి, ఆడబిడ్డ ఆత్మగౌరవానికి మధ్య పోటీ

- న్యాయం, ధర్మాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదే
- ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి





గోదావరిఖని, అక్టోబర్ 13, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో ప్రస్తుతం అవినీతికి, ఆడబిడ్డ ఆత్మ గౌరవానికి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం గోదావరిఖని 5 ఇంక్లైన్ ప్రాంతంలో సంధ్యారాణి గడప గడపకు ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంధ్యారాణికి మహిళలంతా పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సంధ్యారాణిని గెలిపించుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, గెలిపించుకునే భాధ్యతని మేము తీసుకుంటామన్నారు. అనంతరం సంధ్యారాణి తనను గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల్లో న్యాయం, ధర్మాన్నీ గెలిపించాలని, నీతిగా నిజాయితీగా పని చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అవినీతి సొమ్ముతో వందల కోట్లకి పడగలెత్తి, నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. అలాంటి వ్యక్తికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఒక్క అవకాశం కల్పించినట్లైతే ఈ ప్రాంత అభివృద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు షంషేర్, దాముక ఉదయ్, శ్రీనివాస్, పాష, అన్వర్, శీను, షమీం, బిపాష, రెవెళ్లి పద్మ, మైముద, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికీ సమన్యాయం

- డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్



గోదావరిఖని, అక్టోబర్ 13, (మనం న్యూస్): పేద ప్రజలందరికీ సమ న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో మక్కాన్ సింగ్ చేపట్టిన ప్రజా దీవెన యాత్ర ఎనిమిదవ రోజైన శుక్రవారం 25, 26వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలు ఎ ఒక్కటి అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ అంటూ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ ప్రజలను గోసపెట్టిన ప్రభుత్వానికి ఘోరీ కట్టాలన్నారు. 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నన్ను చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, డివిజన్ అధ్యక్షుడు మిట్టపల్లి, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఉమ,26 డివిజన్ అధ్యక్షులు గుంపులు తిరుపతి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు, ఎస్సి సెల్, బీసీ సెల్, వివిధ డివిజన్ అధ్యక్షులు,మహిళలు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతే బిఆర్ఎస్ ధ్యేయం



శంకరపట్నం, అక్టోబర్ 13, (మనం న్యూస్): రాష్ట్రంలోని మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా బిఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని మండల బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అఫ్జల్, ఎంపిటిసి సభ్యులు మొయినుద్దీన్, ఉపాధ్యక్షులు అజీముద్దిన్ అన్నారు. శుక్రవారం కేశవపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పదవులు అనుభవించినప్పుడు ముస్లిం సమస్యలపై మాట్లాడని వ్యక్తులు, నేడు పదవులు రాకపోయేసరికి ముస్లిం వాదాన్ని నెత్తిన పెట్టుకొని గగ్గోలు పెడుతూ బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారన్నారు. కేవలం పదవుల ఆరాటం కోసం మాత్రమే కొంతమంది ముస్లిం నాయకులు చేస్తున్న దుష్ప్రచారానికి వేదికగా మరిందన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకు గానే చూస్తాయి తప్ప ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాతనే ముస్లింల అభివృద్ధికి పాటుపడుతుందని, అందులో భాగంగానే ముస్లిం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలలు పేదింటి. ఆడపడుచుకు అండగా షాదీ ముబారక్, ముస్లింలలో వృత్తి పనులు చేసుకుంటున్నారు వారికి ఉచిత విద్యుత్ పథకం, యువతీ యువకుల నైపుణ్యం పెంపొందించేందుకు మైనార్టీ బందు, కుట్టు మిషన్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అలిమోద్దిన్, మహమ్మద్ రియాజ్, శంకరపట్నం మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్, ముక్తాధిర్ మహమ్మద్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను ఓడించేందుకే బస్సు యాత్ర

- ఈటల బాధితుల సంఘం అధ్యక్షులు తిరుపతి




హుజురాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్ ): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈటలను ఓడించేందుకే బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు ఈటల దళిత బాధితుల సంఘం అధ్యక్షుడు తిప్పారపు సంపత్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈటెల అరాచకాలతో ఇక్కడ చాలామంది దళితులు బలయ్యారని వారంతా కలిసి ఈటల పోటీ చేసే రెండు నియోజకవర్గాల్లో గడపగడపకు తిరిగి ఆయన అరాచకలను చెప్పి ఓడిస్తామన్నారు. ఈటెల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గంలో చాలా దళిత కుటుంబాలను చంపించారని, అక్రమ కేసులు పెట్టి మానసికంగా శారీరకంగా హింసించారని ఆరోపించారు. ఈటెల ఆస్తులను కాపాడుకునేందుకే బిజెపిలో చేరారని అన్నారు. ఉప ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచారని గెలిచిన అప్పటి నుంచి ఇప్పటివరకు హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగు కూడా పెట్టలేదని పేర్కొన్నారు. ప్రచారం కోసం గ్రామాల్లో అడుగుపెడితే ఈటెల బాధితుల సంఘం అడుగడుగునా అడ్డుకొంటామని హెచ్చరించారు. అనంతరం ఈటల అక్రమాలపై ప్రచురించిన పోస్టరును ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఈటెల దళిత బాధితుల సంఘం నాయకులు మేకల సుధాకర్, నమ్మిండ్ల రాజేశ్వర్, కదిరి రమేష్, దాట్ల ప్రవీణ్, చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలి


- జడ్పీటిసి సభ్యులు గీకురు రవీందర్



చిగురుమామిడి, అక్టోబర్ 13, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించనున్న కెసిఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ పిలుపునిచ్చారు.కెసిఆర్ సభకు పార్టీ శ్రేణులను తరలించే కార్యక్రమంలో భాగంగా రేకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సన్నాక సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బిల్లా వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి గ్రామ ఇన్చార్జిగా చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి 10 వేల మందిని కెసిఆర్ సభకు తరలిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి, మూడవ సారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రజలందరి ఆశీర్వాదంతో తిరిగి రాష్ట్రంలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని రవీందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు కొత్తూరు సంధ్య రమేష్, బిఆర్ఎస్ నాయకులు నల్లాల రాజేందర్ రెడ్డి, గడ్డం అనిల్ కుమార్, మైలారపు చంద్రయ్య, రోంటల ఉమా మహేశ్వర రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి, మోర కొమురయ్య, పంకర్ల రాజు, బండారి మల్లేష్, కొరండ్ల సంపత్ రెడ్డి, పిట్టల అంబయ్య, ఒంటెల రుక్కవ్వ, వేల్పుల కవిత, పాండవుల సంపత్, నీల శ్రీనివాస్, లెంకల మహిపాల్ రెడ్డి, దాసరి సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి

- బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి



జమ్మికుంట రూరల్, అక్టోబర్ 13, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున బరిలో ఉన్న తనను ఆశీర్వదించి హుజురాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా రెపరెపలాడేలా మద్దతు తెలపాలని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి పెద్దపల్లి మాచనపల్లి మడిపల్లి అంకుషాపూర్ గ్రామాలలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల వలె సమిష్టి కృషితో పనిచేసి హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి సీఎం కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు కష్టసుఖాల్లో తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అందరం కష్టపడి పనిచేసి బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించి హుజురాబాద్ గడ్డమీద మన సత్తా ఏంటో నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపీపీ దొడ్డె మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జగ్గయ్యపల్లి గ్రామ సర్పంచ్ కనపర్తి వంశీదర్ రావు, పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ, మాచనపల్లి సర్పంచ్ కల్పన, నడిపెల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, అంకుషాపూర్ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



కొత్తపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్): కొత్తపెల్లి మున్సిపల్ పట్టణానికి చెందిన దాదాపు 200 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కుల పెద్దలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు,, మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. యువజన నాయకులు సిరిపురం శ్రీకాంత్ నాయకత్వంలో కొత్తపెల్లి పట్టణం నుండి బైక్,, ర్యాలీ ద్వారా వెళ్లి మీసేవ ఆఫీస్ నందు మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీలోకి చేర్పించారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ పట్టణమునకు చెందిన కౌన్సిలర్లు వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, మానుపాటి వేణుగోపాల్, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి జమీలుద్దీన్, జేరిపోతుల శ్రీకాంత్, గూన్నల రమేశ్, ఎస్కే బాబాగారు, వేముల శేఖర్, కట్ల సుధాకర్,,ఖీఓ మునవర్ ఖాన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఎలాంటి హాని కలిగినా జగన్‌దే బాధ్యత

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం

కరీంనగర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు జైల్లో ఎలాంటి హాని కలిగినా సిఎం జగన్ మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబు ప్రాణాలతో ఏపి ప్రభుత్వం చెలగాటమాడుతోందని, ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసి అడ్డుతొలగించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చేయని నేరానికి, జరగని అవినీతికి 34రోజులుగా జైల్లో పెట్టారని పేర్కొన్నారు. డీహైడ్రేషన్, దద్దుర్లు, స్కిన్ ఎలర్జీలతో ఆయన బాధపడుతుంటే సీఎం జగన్మోహన రెడ్డి సామర్లకోట సభలో వెటకారం చేయడం అమానయమని తెలిపారు. డీహైడ్రేషన్ గురించి, స్కిన్ ఎలర్జీలపై వారం రోజుల క్రితమే చంద్రబాబు సతీమణి ఫిర్యాదుచేసినా సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని సత్యం ఆరోపించారు. తక్షణమే చంద్రబాబును హైదరాబాద్ తరలించి వ్యక్తిగత వైద్యుల పర్యవేక్షణలో నిపుణులైన వైద్యుల ద్వారా అత్యున్నత వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారునికి జైలు శిక్ష

గోదావరిఖని, అక్టోబర్ 13, (మనం న్యూస్): రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ చింతం స్వామికి శుక్రవారం సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండోసారి దొరకడం, అధిక మోతాదులో మద్యం సేవించి ఉన్న కారణంగా సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ గోదావరిఖని దుర్గా వెంకటేష్, స్వామికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు.

## పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



కొత్తపల్లి, అక్టోబర్ 13,(మనం న్యూస్): పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరించిన వారిపై చ ట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని కొత్తపల్లి ఎస్సైబి. చంద్రశే ఖర్ హెచ్చ రించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావే శంలో ఆయనమాట్లాడుతూ ఇటీవల కొందరు వ్యక్తులు ఇలాంటి ఆధారాలు లేకుండా పోలీస్ వ్యవస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేస్తు న్నారని, చట్ట ప్రకారం నడుచుకుంటున్న పోలీసులను అప్రతిష్ట పాలు చేయడానికి నిందలు మోపుతున్నారని, వారి పట్ల కఠిన మైన చర్యలు తీసుకుంటామన్నారు. భూమి కొనుగోలు విషయంలో కరీంనగర్‌లోని తిరుమల నగర్‌కు చెందిన చెట్టి వెంకటరమణ అనే వ్యక్తి తనను బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొంటూ 2021, సెప్టెంబర్ 17న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారించగా భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు, రెవి న్యూ రికార్డులు ఎవరి దగ్గర లేనందున ఆ కేసును మూసివేసి నట్లు ఎస్సై వివరించారు. అనంతరం ఇదే విషయంలో సంఘంలో గౌరవమున్న వ్యక్తుల పేర్లను తెలుపుతూ వారి వల్ల తనకు ప్రాణభయముందని, పోలీసులు కూడా తనకు అన్యాయం చేశారని పేర్కొంటూ ప్రెస్‌మీట్‌లు నిర్వహించి నిరాధార అరోప ణలకు పాల్పడ్డారని తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఆధారా లున్నా పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించాలి తప్ప, అసత్యపు ఆరో పణలు చేస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చడం సరైంది కాదని ఎస్సై సూచించారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- ఎన్నికల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం



మహబూబాబాద్, అక్టోబర్ 13, (మనం ప్రతినిధి): ఎన్నికల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి అసెంబ్లీ ఎన్నికల నియమావళిలో ఎక్స్పెండిచర్ మానిటరింగ్ అధికారులు పాటించాల్సిన నియమాలను ఎలక్షన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రోజు సీజ్ చేసిన డబ్బులను ఆరోజు ఉదయం సమయంలో అయితే కలెక్టరేట్‌లోని రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్ తీసుకొని వెళ్లాలని తర్వాత స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టాలని ఒక డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో ఉండాలని అన్నారు. జప్తు చేసిన నగదు తగిన ఆధారాలు చూపని దానిని బ్యాంకు లలో భద్రపరచాలని సీజ్ చేసిన డబ్బులను సీల్ వేయాలని, స్టీల్ బాక్సులలో మాత్రమే నగదును పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీమ్‌లలో ఒక అధికారిని నియమించాలని అన్ని టీమ్‌లలో వీడియో గ్రాఫర్ ఉండాలని ఎవరు వీడియోగ్రఫీ చేస్తున్నారో వారి వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రతీ పనిని ఖచ్చితంగా కెమెరాలలో బంధించాలని అన్నారు. నోడల్ అధికారులుగా ఆర్వోలు వీటి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. వీడియోగ్రఫీ బ్యాకప్ భద్రపరచాలని ప్రతీ రోజు నివేదికలు ఆర్వోకు పంపివ్వాలని, వీడియోను అకౌంటింగ్ టీమ్‌కు పంపివ్వాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున ప్రతీ ఒక్క రాజకీయ పార్టీల యొక్క కదలికలను, సమావేశాలను వీడియోగ్రఫీ చేయాలని ఎఫ్.ఎస్.టిలను పంపి వాటిపై నిఘా ఉంచాలని అన్నారు. అటువంటి ఏవైనా జరిగిన సందర్భంలో అవి పార్టీ వ్యయంగా రికార్డు చేయాలని అన్నారు. ప్రొఫార్మ ప్రకారం స్టాటిక్ సర్వేయలెన్స్ బృదం లీడర్లను సమాచారం ఇవ్వాలని అన్నారు. అకౌంటింగ్ టీమ్ అధికారులను రేట్ కార్డు తయారు చేయాలని అన్నారు. సీ.విజిల్ లో ఏదైనా కంప్లైంట్స్ వస్తే ఎఫ్.ఎస్.టి బృందాలు ఖచ్చితంగా షెడ్యూల్ నిర్ణయించుకొని చాలా త్వరగా పని పూర్తి చేయాలన్నారు. సీ.విజిల్ ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో వాటి యొక్క స్థితిని అడిగి తెలుసుకుని అధికారులకు రోజు వారీగా వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటికి తగు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారులు ఎన్నికలలో నిర్వర్తించాల్సిన విధులలో అలసత్వం వహించరాదని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి సత్యనారాయణ, ఎన్నికల ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు, స్టాటిక్ సర్వేయలెన్స్ టీమ్ అధికారులు, విజిలెన్స్ టీమ్ అధికారులు, అకౌంటింగ్ టీమ్ అధికారులు, సోషల్‌మీడియా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

- జిల్లా వైద్యాధికారి డా. బి. అంబరీష్



మహబూబాబాద్, అక్టోబర్ 13, (మనం ప్రతినిధి): చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.అంబరీష్ అన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. అంబరీష్ ఆధ్వర్యంలో ఫైలేరియా రక్తపోతల స్క్రీనింగ్ గురించి హెల్త్ అసిస్టెంట్ సూపర్వైజర్లకు ఒక్క రోజు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అంబరీష్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులు సంభవించును కావున ప్రతి మంగళవారము శుక్రవారాలలో ఫ్రైడే డ్రై డే పాటించాలని పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా కిటికీలకు మస్కిటో నెట్స్ బిగించుకోవాలని సాయంత్రము 6 గంటల లోపు దర్వాజలు మూసుకోవాలని కోరారు. 16-10-2023 నుండి ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే చేయబడునని ఈ రక్త పూతల వల్ల ఫైలేరియా ఉందో లేదో పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.దీనిలో భాగంగా డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ శిరీష శిక్షణా కార్యక్రమాన్ని ఆరోగ్య కార్యకర్తలకు మరియు సూపర్వైజర్స్ కు, ఫైలేరియా రక్త పోతలు ఎలా సేకరించాలో శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణ అర్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపీచంద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె.వి.రాజు, సూపర్వైజర్ ఫాహీముద్దీన్, శరత్ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వైభవంగా ముగిసిన తొమ్మిదవ రోజు బొడ్డెమ్మ

- దంతాలపల్లిలో ఆటపాటలతో మహిళల ఆనందోత్సవాలు



దంతాలపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్): స్థానిక మండల కేంద్రంలో కనకదుర్గ కమిటీ మరియు శ్రీ వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారము ఆడపడుచులు అందంగా తయారు చేసిన బొడ్డెమ్మ (గౌరమ్మ). ఈ అమ్మవారి పండుగను మన తెలంగాణ ఆడపడుచులు కుంకుమ, పసుపు, పాలు, పువ్వులు తీసుకొని పుట్టకాడికి వెళ్లి పూజలు చేసి అందరూ కొంత కొంత పుట్టమట్టి,ఎర్ర మట్టి తీసుకువచ్చి దానిని అందరూ మంచిగా కలిపి ఒక పీటపై బొడ్డెమ్మ ను అందంగా మలచి పసుపు,కుంకుమ, పువ్వులతో అందంగా అలంకరించి ఆ పీటపై నిలుచున్న బొడ్డెమ్మను వాకిట్లో మంచిగా ఊకి, నీటితో తడిపి మంచింగా ఎర్రమట్టితో అలికి ముగ్గులు వేసిన తరువాత పీటపై నిలుచున్న బొడ్డెమ్మను ఆ ముగ్గుమీద పెట్టీ కొబ్బరికాయ కొట్టి ఆటలాడుకోడం ఆనవాయితీ గా వస్తున్నా విషయం, అదేతీరులో చిన్న పిల్లలు,ఆడపడుచులు, పెద్దవారు అందరూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలాడుచూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ఆనందంలో తేలిపోతూ అలా అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తూ అమ్మవారికి భక్తితో పూజలు నిర్వహించి చివరిరోజున బొడ్డెమ్మను ఊరు చివర రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



మరిపెడ, అక్టోబర్ 13, (మనం న్యూస్): మరిపెడ మున్సిపాలిటీలోని సీతారాంపురం కాలనీ నందు బొడ్డెమ్మ వేడుకలు మహిళలు చిన్నారులు కలిసి 9 రోజులు పూజింజి ఘనంగా నిర్వహించారు. బొడ్డెమ్మను తొమ్మిది రోజులు పూజించి తొమ్మిది రోజు నిమజ్జనం చేశారు. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు బొడ్డెమ్మ చుట్టూనృత్యం చేస్తూ తిరుగుతూ,కోలాటాలతో భజనలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనక రత్నం, లక్ష్మి, సుమతి, రాజేశ్వరి, స్వప్న, లలిత, కలమ్మ, పిచ్చమ్మ, రాజేశ్వరి, సత్యవతి, ఉషారాణి, కృష్ణవేణి, సావిక, ప్రణవి, రజిత, విజయ, జయమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు కూలి బంధు సంక్షేమ పథకం ప్రకటించాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




కురవి, అక్టోబర్ 13, (మనం న్యూస్): భూమి లేని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో కూలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మండల మహాసభకు తురక రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతకుంట్ల వెంకన్న, నల్లు సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పని లేని రోజులలో పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కోత విధిస్తూ రకరకాల కొర్రీలు పెడుతూ నిర్వీర్యపరిచే కుట్ర పన్నుతుందని విమర్శించారు. భూమిలేని నిరుపేదలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వీరిని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సంక్షేమ పథకాలలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని క్రమంగా వీరికి భూమిని పంచాలని కోరారు. వ్యవసాయ కూలీలకు 5000 రూపాయల పెన్షన్, రోజుకి 600 కూలి ఇవ్వాలని, కోనేరు రంగారావు సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నిక సంఘ గౌరవాధ్యక్షులుగా కన్నే వెంకన్న, అధ్యక్షులుగా బసవ కొమరయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు కోశాధికారిగా అప్పాల వెంకన్నలతో పాటు ఏడుగురుతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, దూదికట్ల సారయ్య, నిలిగొండ నాగేశ్వరరావు, బూర్గుల కృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలి

- కలెక్టర్ శశాంక




మరిపెడ, అక్టోబర్ 13, (మనం న్యూస్): గురుకులాలలోని అందరు విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రానున్న రోజులలో ఈ జోన్ నుండి ఎక్కువ పథకాలు సాధించి ఇంటర్ సొసైటీ మీట్‌లలో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచాలని అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో 9వ జోనల్ స్పోర్ట్స్ మీట్-2023ను జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల కవాతుతో కలెక్టర్‌ను ఆహ్వానించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్‌ను కలెక్టర్ శశాంక జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో విద్యార్థుల నైపుణ్యతలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. ఈ క్రీడలు దాదాపు 9 ఈవెంట్లలో జరుగుతాయని అక్టోబర్ 13వ తేదీ నుండి 26వ తేదీ వరకు అండర్ 14, 17, 19లలో సుమారు 84-85 పాఠశాలల నుండి దాదాపు 945 మంది విద్యార్థులు పాల్గొననున్నారని అన్నారు. ఆటల యొక్క ప్రాముఖ్యత 10వ తరగతి ఇంటర్ తర్వాత తెలుస్తుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం ఫిట్‌గా ఉండడానికైనా ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచిస్తూ, టీమ్ స్పిరిట్ ఉండాలన్నారు.జీవితంలో గెలుపోటములు అనేవి కేవలం ఆటల ద్వారానే తెలుస్తాయని గురుకులాలలోని అందరు విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాల్లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ. రమాదేవి, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, ఆర్.సీ.ఓ.ప్రత్యూష, సొసైటీ స్పోర్ట్స్ అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, మండలాల అధికారులు, ప్రిన్సిపాల్‌లు, పిడి లు,పి.ఈ.టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి



తొర్రూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్): క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్ జీ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు.ఎస్ జీ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల, యతి రాజారావు పార్కులో ప్రారంభమయ్యాయి.ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా ప్రతి పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులు ఆయా క్రీడల్లో రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నదే కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికీ దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో 600 మంది క్రీడాకారులు 30 మంది టెక్నికల్ ఆఫీసల్,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనఫ్ ఖాన్, బిస్మన్న, రమేష్, శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, సునీల్, రేమో శ్రీనివాస్, మైలా మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షల శిబిరం




చిల్పూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘన్పూర్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని శివునిపెల్లి గ్రామంలో శుక్రవారం వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఘన్పూర్ లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శివుని పెళ్లి గ్రామంలో షుగర్ వ్యాధి పరీక్షలను నిర్వహించి, దాదాపు 50 మందికి షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల శిక్షణ శిబిరానికి హాజరైన లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆమంచి మధుసూదన్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు చెందిన రోగులకు పరీక్షలు నిర్వహించి తగు మందులను పంపిణీ చేయడమే క్లబ్బు ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాలోనే ఘన్పూర్ క్లబ్ ముందు వరుసలో ఉందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండడమే లైన్స్ క్లబ్ లక్ష్యమని ఆయన అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించడానికి తన పుట్టినరోజున పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందించిన పూర్వ అధ్యక్షుడు లయన్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ యువాని జాన్ బన్నీ, కార్యదర్శి ఆమంచ నిర్మల మధుసూదన్, కోశాధికారి మాదిరెడ్డి మంజుల, క్లబ్బు సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సమత డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



తొర్రూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): పట్టణ కేంద్రానికి చెందిన సమతా డిగ్రీ పీజీ కళాశాలలో బతుకమ్మ ముందస్తు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోటా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి, వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని ఆయన సూచించారు.కాగా అంతకుముందు విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సమావేశానంతరం భక్తి ప్రపత్తులతో పాటలు పాడి,ఆటలు ఆడి బతుకమ్మ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.కార్యక్రమంలో సమతా విద్యాసంస్థల డైరెక్టర్లు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి డిగ్రీ, జూనియర్,ఒకేషనల్, పారా మెడికల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు వెంకన్న, చంద్రబాను, నవీన్ రెడ్డి, రవీందర్, ఆధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తనిఖీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ కె.శశాంక




దంతాలపల్లి,అక్టోబర్ 13, (మనంన్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలం వేములపల్లి స్టేజి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం తొర్రూర్ డిఎస్పీ వెంకటేశ్వరబాబు తో కలిసి తనిఖీ చేశారు. వాహనాల రాకపోకలకు గమనించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెక్ పోస్ట్‌ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి వీడియో గ్రఫీ చేయించాలని, వాహనాల తనిఖీకి సంబంధించిన రిజిష్టర్ ను పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలనీ, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టలని సూచించారు. స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు రోజు వారీ నివేదికలను పై అధికారులకు పంపివ్వాలని, విధులలో అలసత్వం వహిస్తే ఖఠినంగా వ్యవహరించాల్సివస్తుందని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీఓ నరసింహారావు, స్టాటిక్ సర్వేలయన్స్ బృందం పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ పరిశీలించిన కలెక్టర్



మరిపెడ, అక్టోబర్ 13, (మనం న్యూస్): జిల్లా కలెక్టర్ కె.శశాంక మరిపెడ మండల కేంద్రంలోని ఆర్.అండ్.బి.గెస్ట్ హౌస్ ను శుక్రవారం అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిల్డింగును పరిశీలించి రానున్న ఎన్నికలకు అధికారుల విడిది కోసం ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టి సిద్ధం చేయాలని అన్నారు. గెస్ట్ హౌస్ ముఖద్వారాన్ని సరిచేయాలన్నారు. పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్, ఎలక్ట్రిక్ కు సంబంధించి, వివిధ మరమ్మతులకు పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్.అండ్.బి అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ నరసింహారావు, ఆర్.అండ్.బి.ఈ ఈ తానేశ్వర్, మునిసిపల్ కమిషనర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లికి తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు మద్దతు



తొర్రూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్): మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూనార్ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.బి ఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ కు చెందిన గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్‌పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్‌కు చెందిన ఆవుల సుజాత రవికుమార్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈదునూరి మధులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు.

## బోడమ్మకు కాంగ్రెస్ నాయకులు జారే ఆదినారాయణ సంతాపం



అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 13, ( మనం న్యూస్): మండలంలోని వెంకటాపురం గ్రామంలో సున్నం రాములు, పెంట్లం గ్రామంలో సోయం బోడమ్మ, వీరు అనారోగ్యంతో బాధపడుతు స్వర్గస్తులయ్యారు. వారి భౌతికయాన్ని కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, పర్సా వెంకట్, సర్పంచ్ బోడ పద్మ, వేముల రమణ, పరకాల లక్ష్మారెడ్డి, దుబ్బాకుల రాము, మడివి నాగేంద్రబాబు, మరీదు వేణు, లాలు, గుంట్రు సాయి, మడకం రాజేష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ బ్యాగులు పంపిణీ




బూర్గంపహాడ్, అక్టోబర్ 13, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోగ్రామాల్ని క్లైమేట్ స్మార్ట్ విలేజ్ లాగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో రైతులకు వర్మీ కంపోస్ట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. వృక్ష సంయుత వ్యవసాయం చేసే సోషల్ ఫారెసట్ రైతులకు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలనే లక్ష్యంతో రైతులకు ఉచితంగా వర్మీ కంపోస్ట్ బ్యాగ్ లను పంపిణీ చేసి సేంద్రియ వ్యవసాయంను పెంపొందించాలనే లక్ష్యంతో ఐటీసీ బంగారు భవిష్యత్తు సహకారంతో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ చేపట్టింది. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్, కోఆర్డినెటర్ రంగారావు, సుంకర కమ్యూనిటి ఆర్గనైజర్ ముత్యాలరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



బూర్గంపహాడ్, అక్టోబర్ 13, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 45 కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ఎంఎల్ఏ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కైపు నాగిరెడ్డి, గంటా రమేష్, గోనె రాజేష్ ఆధ్వర్యంలోయలగందల రమేష్, యారం శ్రీనివాసరెడ్డి, పేరం సుబ్బారెడ్డి, గంటా కృష్ణ, దూబల అశోక్, హేమంత్ ఇట్టే, గంటా కాంతయ్య, నెల్లెల సాయి, గంటా నవీన్, గంటా శ్రీకాంత్, గంటా నవీన్, గంట నాగేశ్వరరావు, గంటా మహేష్, గంటా కిట్టు, సారంగపాణి కాపరబోయిన, బొబ్బిని సాయి, బత్తిన నాగార్జున, గురు తేజ, గంట రమేష్ , నామ రాకేష్, గంట శోభనాచలం, ఇట్టే నాగరాజు, రంజిత్, పాండవుల ఈదయ్యలతో సహ పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల కు బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందాయని, అవే బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపిస్తాయని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నట్లు తెలిపారు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేసేందుకు కంకణ బద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కైపు కగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బత్తుల రామ కొండారెడ్డి, పేరం రాంరెడ్డి, ఎక్కంటి శ్రీనివాస్ రెడ్డి, మూల బాలి రెడ్డి, గడ్డం సతీష్, మేడం రామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి,మండల బీసీసీ అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, కామసాని వెంకటేశ్వర్లు, దుగ్గి రెడ్డి బాల నారాయణ రెడ్డి, ఇండ్ల రాజేష్, మేడం విజయలక్ష్మి, బండారు సోమయ్య, గడ్డం అనిల్, ఎస్.కె. మదార్ కామిరెడ్డి రామకొండ రెడ్డి,మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు మృతి



ఆళ్లపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్): మండల ప రిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన కొమరం నరసిం హారావు శుక్రవారం అనరో గ్యంతో మృతి చెందారు. గతంలో 30 సంవత్సరాల క్రితం మార్కోడు గ్రామంలో స ర్పంచ్‌గా ఎనలేని సేవలు అందించిన విషయాలను స్మ రించుకుంటూ ఆయన భౌతి కకాయానికి పలువురు పెద్దలు గ్రామస్తులు నివాళులర్పించారు.

# డిసెంబర్ 22న తెప్పోత్సవం

- ముక్కోటికి ముహూర్తం ఖరారు
- 23 న వైకుంఠ ద్వార దర్శనం
- రేపటి నుండి రామాలయంలో శరన్నవ రాత్రోత్సవాలు

భద్రాచలం, అక్టోబర్ 13, (మనం న్యూస్): భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామ నవమి తర్వాత అతిపెద్ద వేడుక ముక్కోటి ఏకాదశి. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు డిసెంబర్ 13వ తేది నుండి 2024 జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వైదిక కమిటీ స్థలసాయు, రామం, ఈ ఓ రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని చిత్ర కూట మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, డిసెంబర్ 13 నుండి పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా శ్రీ స్వామి వారి అవతారాలు ప్రారంభం అవుతాయని, 22న స్వామివారికి పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం జరుగుతుందని,23 తెల్లవారు జామున ఉత్తర ద్వార దర్శనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి నుండి రాపత్తు ఉత్సవాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 2024 జనవరి 3 నుండి 5 వరకు విలాసోత్సవములు, 8వ తేది విశ్వరూప సేవ జరుగుతుందని పేర్కొన్నారు.



అంగరంగ వైభవంగా శరన్నవ రాత్రి మహోత్సవాలు..

రామాలయంలో ఈ నెల 10వ తేది నుండి 24వ తేది వరకు శరన్నవ రాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈ ఓ తెలిపారు. దీనిలో భాగంగా శ్రీ లక్ష్మి తాయారు అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3.30 గంటల నుండి 4.30 వరకు అమ్మవారికి కుంకుమార్చన జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి రోజు శ్రీమద్రామాయణ పారాయణ జరుగుతుందని తెలిపారు.24వ తేది విజయ దశమి ని పురస్కరించుకొని దసరా మండపం వద్ద శ్రీ రామ లీలా మహోత్సవం జరప బడుతుందని పేర్కొన్నారు.

### 28న శబరి స్మృతి యాత్ర...

ఈ నెల 28 ఆశ్వ యుజ శుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని శబరి స్మృతి యాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఈ ఓ పేర్కొన్నారు. అదేరోజు పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా ఆలయాన్ని సాయంత్రం 5 గంటలకే మూసివేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకే భక్తులకు దర్శన భాగ్యం ఉంటుందని అన్నారు.29 వ తేది ఆదివారం ఆలయ సంప్రోక్షణ కారణంగా స్వామివారి మూల వరుల అభిషేకనికి భక్తులకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, ఈ ఈ రవీందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఐక్యతారాగం

- టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకోవాలని నిర్ణయం
- కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 13, (మనంప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యతా రాగాన్ని అందుకున్నారు. కొత్తగూడెం పట్టణం సూర్య ప్యాలెస్ హోటల్లో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎటువంటి వర్గవిభేదాలు లేవు, అందరం కలిసికట్టుగా గెలుపు దిశగా పని చేస్తామని, రాష్ట్ర టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, రాయల శాంతయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలతో పాటు పార్టీ మండలాధ్యక్షులు, వివిధ విభాగాలకు చెందిన నాయకులు ముక్తకంఠంతో నినదించారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, ఊకంటి గోపాలరావులతో పాటు మరికొందరు వారి వారి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు ఎవరికివారుగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఇప్పటి వరకు ఎవరికివారుగా పార్టీ కార్యక్రమాలు చేసుకున్న నాయకులంతా ఏకతాటిపైకి రావడం గమనార్హం.త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కొత్తగూడెం నియోజకవర్గ టికెట్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ కేటాయించినా వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామని, అధిష్టానం నిర్ణయం మేరకు అందరం కలిసి పార్టీ అభ్యర్థిని గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని నాయకులు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వర్గావిభేదాలు లేవని, ఆశావహులున్నారని, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టికెట్ కోసం ఎవరి ప్రయత్నం వారు చేసుకుంటున్నారని, అందులో తప్పేమీ లేదని, కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్య ధోరణి మిన్నగా ఉంటుందని, కానీ అధిష్టానం కొత్తగూడెం టికెట్ ఎవరికి కేటాయించినా అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించి ప్రజలను చైతన్య పరచడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కెసిఆర్ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని ప్రజలు పడరని పాట్లు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా తెలియజేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా సమర్పించాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టౌన్ అద్యక్షులు మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జరీనా, పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, కొలిపాక సత్యనారాయణ, రామ లక్ష్మణ, మైనార్టీ చుంచుపల్లి మండలం మైనార్టీ అధ్యక్షులు పక్రొద్దిన్, పట్టణ మహిళ అధ్యక్షురాలువాలి, చంద్రకళ, నాగేంద్ర త్రివేది, ఎండి ఖలీల్, దుర్గరాశి సతీష్, ఆయుబ్, గౌస్, రాము, పండు, కొమరైయ్య, మొద్దు శ్రీను, గడ్డిగుట్ట నరేష్, జక్కుల శ్రీనివాస్, పాంచాల నాగభూషణం, సిరంగి శ్రీను, ఖాదర్, గోరె బాబు, పెద్ద బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.


# దళిత బంధు ఎన్నికల స్టంట్

- ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలు అర్థరహితం
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



భద్రాచలం, అక్టోబర్ 13, (మనం న్యూస్ ): బడ్జెట్లో ప్రకటించిన 17,700 కోట్లు దళిత బంధు నిధులు విడుదల చేయకుండా, దొంగ లిస్టులతో దళిత బంధు లబ్ధిదారులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఓటు హక్కుతో ప్రజలు బుద్ధి చెప్పాలని పిసిసి సభ్యులు బుడగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాలను పూర్తిగా అమలు చేయలేని బిఆర్ఎస్ నాయకులు ఓటు ఆడిగే నైతిక హక్కు లేదు అన్నారు.ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే చెప్పిన మేధావి కేటీఆర్,ఎలక్షన్ కోడ్ కన్నా ముందే పథకాలను ఎందుకు అమలు చేయలేదు అని ప్రశ్నించారు. దళితులను మోసం చేసి ఓట్లు దండుకోవటం కోసం దొంగలిస్టులు ఇచ్చి బిఆర్ఎస్ నాయకులను జనాల్లోకి పంపారు. దళిత బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, బీసీ బంధు పథకాలను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేని అసమర్థులు బిఆర్ఎస్ నాయకులని విమర్శించారు. పార్టీ కండువా కప్పుకొని, జండా పట్టుకున్న వారికే పథకాలు అని ఎమ్మెల్సీ తాతా మధు అన్న మాటలు నిన్న వైరల్ అయ్యాయి, ఆ వీడియో ఇప్పటిది కాదు అని ఆయన ఇచ్చిన వివరణ విడ్డూరంగా ఉంది. వీడియో ఎప్పటికీ అయితే మాత్రం అధికారులు నీ తొత్తులు అని మాట్లాడే అర్హత నీకు ఎవరిచ్చారు, నీ పార్టీ కండువా కప్పుకునే వాళ్ళకి ప్రభుత్వ పథకాలని మాట్లాడి నీచ రాజకీయాలు చేసే మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారిని హెచ్చరించారు. ఈ విషయంపై పార్టీ పెద్దలతో మాట్లాడి చర్చించి,ఎలక్షన్ ఫిర్యాదు చేస్తామని అన్నారు. మొన్న కేటీఆర్ భద్రాచల పర్యటన షెడ్యూల్లో కనీసం రామయ్య దర్శనానికి టైం కేటాయించకపోవడం దౌర్భాగ్యమైన విషయం.పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్ భద్రాచలానికి ఒక్కసారైనా వచ్చాడా,ఎన్నికలు వచ్చేసరికి భద్రాచలం ప్రజలు ఓట్లు దండుకునేందుకు అవ్వని పనులకు శంకుస్థాపలు చెయ్యాలని చూస్తే రాములవారు ఆగ్రహిస్తే శంకుస్థాపన ఆగిన పరిస్థితి.తెలంగాణ ఏర్పాటుకు ముందు మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఒక టీం ఇక్కడికి వచ్చి తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి జిల్లాగా భద్రాచలం అనే ప్రకటిస్తామని చెప్పి పదేళ్లపాటు హరీష్ రావు కనపడకుండా పోయాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి భద్రాచలం ప్రాంతానికి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తూనే ఉంది అన్నారు.ఆ అన్యాయాన్ని ఎదిరిస్తూనే శాసనసభ్యులు పొదెం వీరయ్య అనేకమార్లు శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారు. అయినా కూడా ఏరోజు భద్రాచలం ప్రజల కష్టాలను తీర్చడానికి గాని,అభివృద్ధి చేయడానికి గాని ఒక్క పైసా కూడా ఇవ్వని ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఈరోజు కొత్తగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పటం సిగ్గుచేటని అన్నారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేయమని అడిగితే, మిగిలి ఉన్న భద్రాచలన్నీ మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో తీసుకొచ్చిన మీరు భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పటం దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది అని అన్నారు.. ఎందుకు వెయ్యాలి బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు 17,700 కోట్లు దళిత బంధు నిధులు విడుదల చేయనందుకా....? దొంగ లిస్టులతో ప్రజల్లోకి వచ్చే బీఆర్ఎస్ నాయకులను ప్రజలు తరిమికొట్టాలి అని ప్రజలకు సూచించారు. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య 25వేల మెజారిటీతో గెలవడం ఖాయం అని ఆయన తెలిపారు.ఈ పత్రికా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బంధం శ్రీనివాస్ గౌడ్,ఎన్ఎస్‌యు నియోజకవర్గం అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రసమల రాము,ధారా తరుణ్ మిత్ర, సేలం రామ్మోహన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, కుమారి, వసీమ, హసీనా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కాదు రాజ్యాధికారమే ముద్దు




భద్రాచలం, అక్టోబర్ 13, (మనం న్యూస్ ): ఎస్సి వర్గీకరణ వద్దని, రాజ్యాధికారమే ముద్దు అని జాతీయ మాల మాహానాడు అధ్యక్షులు ఎర్ర మాల రాములు పేర్కొన్నారు. భద్రాచలంలో జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్ ఆధ్వర్యంలో జరిగిన మాల మహానాడు జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని పలు రకాల పార్టీలు వాగ్దానం చేయడం అనేది పనికిమాలిన పని అని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చేవరకు దళిత బహుజన ఓట్ల కోసం వారి మధ్య అగాధాలు సృష్టించి అందలమెక్కటానికి వారు ఆడుతున్న నాటకం అని మన జాతులు తెలుసుకోవడం చాలా సిగ్గుచేటని వారు అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా మాలలు పోరాడాలని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జిల్లా రాష్ట్ర నాయకులు యాదగిరి నల్గొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రామకోటి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింత్రీయల రవి. నగర అధ్యక్షులు నరేష్. యువజన విభాగం నాయకులు అల్లాడి ధీరజ్. బుయ్యన వీరబాబు. శివ. మంజు. మాల మహానాడు మహిళా నాయకురాలు విద్యార్థి విభాగం. ఉద్యోగ విభాగం. తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి మైనారిటీ అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫీక్ నియామకం

- మణుగూరు మండల అధ్యక్షులుగా షేక్ నవాబ్



మణుగూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్) : బహుజన సమాజ్ పార్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డా,, ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పినపాక అసెంబ్లి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ వింగ్ కమిటీని, మణుగూరు మండల కమిటీని నియమిస్తున్నట్లు భద్రాద్రి జిల్లా ఇంఛార్జి నల్లగట్ల రఘు, అసెంబ్లి అసెంబ్లి ఇంఛార్జి అలెం కోటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మణుగూరు మండల కేంద్రంలోని డా.బిఆర్. అంబేడ్కర్ సెంటర్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో అక్టోబర్ 11న ఎన్నికల శంఖా రావం మహాసభలో ఆర్ యస్ ప్రవీణ్ కుమార్‌తో కండువాలు కప్పుకొని పార్టీలో చేరినతువంటి సోదరులకు పదవులు కేటాయిస్తూ ముస్లిం మైనారిటీ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫీక్‌ను నియమించినట్లు, అదేవిధంగా ముస్లిం మైనారిటీ వింగ్ మణుగూరు మండల అధ్యక్షులుగా షేక్ నవాబ్‌ను, మండల జనరల్ సెక్రటరీ గా షేక్ రషీద్‌ను నియమిస్తున్నట్లు జిల్లా ఇంఛార్జి ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్పీ బలోపేతానికి ముస్లిం మైనారిటీ సోదరి సోదరులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి ఇంచార్జులు అలెం కోటి, బూర్గుల కరుణాకర్‌లు, బివియఫ్ అసెంబ్లి కన్వీనర్ ఇసం పల్లి శివ కుమార్, మణుగూరు మండల అధ్యక్షులు పీక మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కోడు దళిత కాలనీలో కాంగ్రెస్‌కు జై

- దళిత బందు ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ విమర్శ



ఆళ్లపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్): కారుకు బై బై చెబుతూ మండల పరిధిలోని మార్కోడు గ్రామానికి చెందిన దళిత కాలనీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్‌కు జై జై అంటూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశం లో పలు దళిత కుటుంబీకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని, పార్టీలో సరైన గుర్తింపు లేదని, దళిత బంధువులో అవకతవకులు జరిగినట్లుగా ఆరోపించారు. దళిత బంధు పథకం ప్రభుత్వం లేనివారికి చెందాలని ఉద్దేశంతో అమలు చేసినప్పటికీ సరియైన పరిశీలన జరగకుండానే అమలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను, మూడు ఎకరాల భూమి ఇవ్వకపోగా తమ భూమిని హరితహారం పేరుతో లాక్కొని నిరాశ్రయులను చేశారని అన్నారు. తాము నిరుపేద కుటుంబాలకు చెందిన వారిమి అని ఎమ్మెల్యే వెంట పది సంవత్సరాలుగా అన్ని కార్యక్రమాలకు స్థానిక నాయకత్వం చెబితే పాల్గొన్నామని అలాంటి మమ్ములను గుర్తించకపోవడం అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలో కాంగ్రెస్ పార్టీలో సుమారుగా 50 కుటుంబాలు చేరనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కీసరి బాబు, పు రుషోత్త వెంకన్న, దొడ్డి శ్రీను, బంధు మల్లేష్, దొడ్డి రామ్మూర్తి, బంద్ శేఖర్, బొబ్బలు లాలు, బొమరా రాంబాబు, చేపల సు నీల్, సత్తెనపల్లి నరసింహారావు, సత్తెనపల్లి నరసింహారావు, త దితరులు పాల్గొన్నారు.

# మంత్రి వేములను పరామర్శించిన కెసిఆర్

- మంజులమ్మకు అంజలి ఘటించిన సిఎం, మంత్రులు

భీంగల్, అక్టోబర్ 13, (మనం న్యూస్): రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామం వేల్పూర్‌లో జరిగాయి. వేల సంఖ్యలో ప్రజలు వేముల కుటుంబం అభిమానులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంజులమ్మకు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్లో వేల్పూర్‌కు వచ్చి మంజులమ్మ పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మంజులమ్మ అంతిమ యాత్ర వేలాది మంది జనం మధ్య సాగింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి , నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజ్య సభ సభ్యుడు జోగినపల్లి సంతోష్,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి,జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జజాల సురేందర్, హన్మంతు షిండే, షకీల్, విద్యాసాగర్ రావు, పలువురు అధికారులు, రాష్ట్ర ప్రజాప్రతినిధుల,ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి పలువురు రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, ఎంపీ



ధర్మపురి అరవింద్ తదితర ముఖ్య నాయకులు హాజరై నివాళి అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఆలూర్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఆర్మూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): ఆలూర్‌లోని తెలంగాణ మైనారిటీ ఆర్మూర్ బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులు నిజామాబాద్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్, జిల్లా స్థాయి స్పార్క్ ఫెస్ట్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు, ప్రశంస పత్రాలను అందచేసి అభినందిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ వాలీబాల్ అండర్-14లో మొదటి బహుమతి, కబడ్డీ అండర్-14 రెండవ బహుమతి, ఖోఖో అండర్-17 రెండవ బహుమతి, డిస్కస్ త్రో, రన్నింగ్ 200,400 మీటర్స్ మొదటి బహుమతులు సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి మైనిరిటీ గురుకుల స్పార్క్ ఫెస్ట్‌కి షేక్ జైయాన్, ఉపన్యాస పోటీ, షేక్ షాజన్, ఇంటర్ ఎంపీసీ స్పెల్-బీలో ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ తెలియ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కార్యక్రమం



ఆర్మూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్, పంత్ రోడ్, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నా 6 పథకాల గూర్చి ప్రతి ఒక్కరికీ వివరించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే, ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పిఓ

- పెద్దవాగు బ్రిడ్జి త్వరగా మరమ్మత్తులు చేపట్టండి
- ఓటర్లకు అసౌకర్యం కలిగించవద్దు



కరకగూడెం, అక్టోబర్ 13, (మనం న్యూస్): ఓటర్లకు అసౌకర్యం కలిగించకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రతిజ్ఞ అన్నారు. మండలంలో శుక్రవారం భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పిఓ, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఏడూళ్ళ బయ్యారం సిఐ శివ ప్రసాద్ ఎస్ఐ రాజారాం తాసిల్దార్ రవి కుమార్ అధికారులతో శుక్రవారం కరకగూడెం మండలంలోని ఆరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చిరుమళ్ళ పోలింగ్ కేంద్రానికి వెళ్ళే క్రమంలో బ్రిడ్జి తెగి ఉండటంతో ఎన్నికల సమయం వరకు ప్రత్యామ్నాయ రహదారి ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న ఫారం 6 7 8 దరఖాస్తులను త్వరతిగతిన పూర్తిచేయాలని అన్నారు. ఎఫ్ ఎస్‌టి / ఎస్ఎస్‌టి టీముల వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మీటింగ్ పర్మిషన్ కొరకు మొదటగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, ఏడూళ్ళ బయ్యారం సీఐ శివ ప్రసాద్, ఎస్ఐ రాజారాం, తహసిల్దార్ రవి కుమార్, ఆర్ఐలు హుస్సేన్ రాజు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

- భద్రాచలం నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు



వెంకటాపురం, అక్టోబర్ 13. (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావునూ ఆశీర్వదించాలని భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో భద్రాచలంలో ఎటువంటి అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భద్రాచలం ప్రాంతంలో ఎంతో కొంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దేశంలో ఎటువంటి అభివృద్ధి జరగని విషయం అందరికీ తెలిసిందే అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థికి శ్రీరామరక్ష అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులతో ఒరిగేదేమీ లేదన్నారు. ఆయా పార్టీలకు ఓటు వేయడం నిరుపయోగమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గతంలో భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కుంజా సత్యవతి గెలిచి రాష్ట్రంలోనూ అదే పార్టీ అధికారం లో ఉండగా ఏమి అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వాదాన్ని భుజాన ఎత్తుకొని ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ హయాంలోని అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఓటు వేయడం ద్వారానేనియోజకవర్గంలో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని తెలిపారు.వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రిని అడగగానే ఆ ఫైల్‌పై ఆయన వెంటనే సంతకంచేశారని, ఈలోగా ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా ఆ ఫైల్‌ఆగిందన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు తధ్యమన్నారు. అనంతరం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య రంగంలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ఉందని, గిరిజన సమస్యల పట్ల అవగాహన తనకు ఎక్కువగా ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చానని, తనను ఈ దఫా ఆదరించాలని ఆయన కోరారు. అంతకుముందు మండల కేంద్రానికి సమావేశానికి వచ్చిన ఎమ్మెల్సీ తాతా మధు, తెల్లం వెంకట్రావు లకు స్థానిక టిఆర్ఎస్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు ఈ సందర్భంగా తాత మధు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తాతా మధు పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, చిడం రవికుమార్, అన్నం సాంబశివరావు,బొల్లి చలమయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.

## ఎన్నికలు సమీపించడంతో జంపింగ్ జిలానీలు

- అటు వారు ఇటు... ఇటున్న వారు అటు
- ఎన్నికల పోలింగ్ దగ్గర పడే కొద్దీ
- మరింతగా జంపింగ్''లకు ఛాన్స్



చర్ల, అక్టోబర్ 13. (మనం న్యూస్): రానున్న ఎన్నికలకు పార్టీలో గోడ దూకుళ్ళు పెరిగాయి. నోటిఫికేషన్ వెలువడక ముందునుంచే మొదలైన పార్టీ జంపింగ్‌లు. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ మరింతగా ఊపందుకున్నాయి. ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు అన్నట్టుగా పార్టీలు మారిపోతున్నారు. సాధారణ కార్యకర్త మొదలు కీలక నేతల దాకా కండువాలు మార్చేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలన్నీ వీలైనంత మేర 'ఆకర్ష 'మంత్రం పఠిస్తున్నాయి. ఉన్నవాళ్లను కాపాడుకోవడం, ఇతర పార్టీల వారికి గాలం వేయడం, వదిలి వెళ్లినవారిని సొంత గూటికి తెచ్చుకోవడం లక్ష్యంగా వ్యూహాలను అమలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏకగ్రీవంగా బిఆర్ఎస్ గెలిచిన ఏదైనా పంచాయతీ ఉంది అంటే అది చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామపంచాయతీగా చెప్పుకోవచ్చు. అప్పటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పూసుగుప్ప గ్రామస్తులు అందరూ ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారు. రాను రాను మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామంలో ఉన్న ఓటర్లు మారారు అనటంలో అతిశయోక్తి లేదు. సెప్టెంబర్ 27 వ తారీఖున గ్రామస్తులందరూ సిపిఎం పార్టీలో చేరినట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. రెండు వారాల తర్వాత అదే పూసుగుప్ప గ్రామస్తులందరికీ స్వయంగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య గ్రామ పర్యటనలో భాగంగా అక్టోబర్ 9వ తేదీన ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు గ్రామస్తుల ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ వారు ప్రతిక ప్రకటన విడుదల చేశారు. చేరికల కార్యక్రమం అయిన మరుసటిరోజు అదే గ్రామస్తులు మరో పత్రిక ప్రకటన చేశారు. తమ గ్రామస్తులందరం సిపిఎం పార్టీలోనే ఉన్నామని.గ్రామ సమస్యలు తెలుసుకోవడానికి వచ్చాను అంటూ మీటింగ్ పెట్టి బలవంతంగా కాంగ్రెస్ జెండాలు మెడలో వేసి పార్టీలో చేరారంటూ ప్రచారం చేయడం ఎంతవరకు కరెక్ట్ అంటూ గ్రామస్తులు సంతకాలు చేసిన పత్రిక ప్రకటన ఇచ్చారు. ఇంకేముంది ఒకరిపై ఒకరు పత్రికా ప్రకటనలు గట్టిగానే ఇచ్చుకున్నారు. ఇంతకీ పూసు గుప్ప గ్రామస్తులు ఏ పార్టీలో ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఇతర పార్టీలు ఉన్నాయి. అక్టోబర్ 7వ తారీఖున చర్ల మండలంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజకీయ అనూహ్య పరిణామాల నడుమ తిరిగి సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చర్లలో ముఖ్య నాయకుల సమక్షంలో చేరారు. చర్ల మండలంలో మలుపులు తిరుగుతున్న రాజకీయాలను అంచనా వేయటం ఎవరి తరం కావడం లేదు. ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెల్లవారితే ఏ పార్టీలో చేరుతారో తెలియని గందరగోళ పరిస్థితుల నడుమ వివిధ పార్టీ నాయకులు తలలు పట్టుకున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడే సమయాన్ని ఇంకెన్ని జంపింగ్‌జపాంగ్‌లుఉంటారోవేచి చూడాల్సిందే.

## జెమినీ వైరస్ సోకి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు

- నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి
- సిపిఎం డిమాండ్



చర్ల, అక్టోబర్ 13, (మనం న్యూస్): జెమినీ వైరస్ వ్యాపించి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కేశవాపురం ఏరియాలో జెమినీ వైరస్ కారణంగా వందల ఎకరాలను నష్టపోయిన రైతులను ఆయన కలిసి మాట్లాడారు. మిర్చి తోటలను సందర్శించిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు తయారుచేసిన విత్తనాలు, పురుగుమందులు ఎరువులు ఉపయోగించినప్పటికిని రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతుల నష్టానికి తెలంగాణ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీమా సంస్థలకు పెద్ద మొత్తంలో చెల్లించే చెల్లింపులు ఇటువంటి విపత్తు సమయంలో ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. రైతు ప్రభుత్వం అంటూ భుజాలు చరుచుకునే నాయకులకు రైతులు నష్టపోయేది కళ్ళకి కనపడట్లేదా అని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి రైతు నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని,లేని పక్షంలో సిపిఎం పార్టీ రైతుల పక్షా న నిలబడి ప్రజా పోరాటాలకు కంకణం కట్టుకుంటుందని సిపిఎం నాయ కులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రైతు సంఘం నాయకులు ఎలమంచిలి రవికుమార్, జిల్లా నాయకులు కే. బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం నరేష్, కృష్ణ, మండల కమిటీ సభ్యులు పి. సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ, పెద్ద ఎత్తున కేశవాపురం రైతులు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోస్ట్ ఆఫీస్‌లో గల వివిధ రకాల పథకాలపై అవగాహన సదస్సు




దమ్మపేట, అక్టోబర్ 13, (మనం న్యూస్): దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో శ్రీషిర్డీ సాయిబాబా మందిర ప్రాంగ ణంలో మత్తె వెంకటేశ్వరరావు అధ్వర్యంలో దేవకుమారి అధ్యక్షతన పోస్ట్ ఆఫీస్‌లోని వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాల్వంచ ఐపీఓ. కె. ప్రవీణ్ కుమార్, పాల్వంచ సబ్ డివిజన్ యంఓ శేషు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లోని పథకాల గురించి గ్రామ ప్రజలకు. అన్ని బ్రాంచి పోస్ట్ మాన్‌లకు పోస్టు మాస్టర్లకు ఖాతాదారులకు అవగాహన కల్పించారు. పథకాలు గురించి గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.

## భద్రకాళి అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు




వరంగల్ కల్చరల్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : నగరంలోని ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారికి నవరాత్రి మెత్సవములు ఈనెల 15 వ తారీకు ఆదివారం నుండి 24 వ తారీకు మంగళవారం వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని భద్రకాళి ఆలయ ప్రధాన అర్చ కులు భద్రకాళి శేషు ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భద్రకాళి అమ్మవారి నవరాత్రి మెత్సవముల వాల్ పోస్టర్‌ను



ఆలయ ఈఓ శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు శుక్రవారం విడుదల చేశారు. నవరాత్రి మెత్సవములలో అమ్మ వారిని దర్శించుకునే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ఆల య ఈఓ శేషు భారతి అన్నారు. దర్శనానికి వచ్చేటు వంటి భక్తులకు ఉచిత ప్రసాదము, మంచి నీటి వసతులు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ తెలిపారు

## గ్రీన్ వుడ్‌లో బతుకమ్మ వేడుకలు

- హాజరైన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి



వరంగల్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హనుమకొండ హంటర్ రోడ్డులోని గ్రీన్ వుడ్ హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మను పేర్చి, స్కూల్ సిబ్బందితో, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ప్రిన్సిపాల్ మంజులదేవి, ఏసిఓ రుమానా, ఉపాధ్యాయురాలు నాగరాణి, శోభ, మమత, శైలజ, విజయశ్రీ, కల్పన, పావని, నిర్మల పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



రాయపర్తి, అక్టోబర్ 13, (మనం న్యూస్) : విద్యార్థులు విజయతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో నిర్వహిస్తున్న 9 వ జోనల్ స్థాయి క్రీడా పోటిలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ కోఆర్డినేటర్ విద్యారాణి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, వినీల ప్రభ, వెంకటేశ్వర్లు, దేవి ప్రసాద్, నజియ, ప్రభావతి, కలమ్మ, హేమ తదితరులు పాల్గొన్నారు.

# అంతులేని తవ్వకాలు.. అడ్డగోలు అక్రమాలు

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



శాయంపేట, అక్టోబర్ 13, (మనం న్యూస్) : మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, బగ్గి రమేష్, నిమ్మల మహేందర్, తోకల సమ్మిరెడ్డి, గణేష్, విజయ్, సరేనా, సిరికొండ యువసేన జిల్లా నాయకులు మారపల్లి సుమన్, బేరుగు రాకేష్, కొత్తగట్టు సాయి, కోడిపాక సందీప్, పథ్వీరాజ్, సందీప్, విజయ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శివాని కళాశాలలో బతుకమ్మ సంబరాలు



భీమారం, అక్టోబర్ 13, (మనం న్యూస్): శివాని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ పాల్గొని బతుకమ్మ సంబరాలను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అనేది ఆడబిడ్డల పండుగ ఈ పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో ఆడబిడ్డ గౌరవించబడతారు ఇది మన సంస్కృత సాంప్రదాయాలకు పత్రిక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి, కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్డే సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ప్రతిరోజు ఆచరిస్తున్న సత్ప్రవర్తన వారి కుటుంబాలలో ఆచరించే విధంగా చూడాలని పేర్కొన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రమేష్, రాజు, మురళి, సంతోష్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు

## బతుకమ్మ బహుజనల తెలంగాణ మహిళా పండుగ



పాలకుర్తి, అక్టోబర్ 13, (మనం న్యూస్): బతుకమ్మ బహుజనుల తెలంగాణ మహిళ పండుగని, ఈ నెల 19 సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు మండలంలోని బొమ్మర గ్రామంలో అరుణోదయ విమలక్క సారద్యంలో బహుజన బతుకమ్మ పండగ బతుకమ్మ ఆట, పాట, మాట ఉంటుందని, ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ తెలిపారు. శుక్రవారం మహిళలు, యువతతో కలసి బహుజన బతుకమ్మ గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా సాదిక్ అలీ మాట్లాడుతూ మన తెలంగాణలో అతి పెద్ద సాహిత్య చరిత్ర కలిగిన ప్రదేశం అని ఇక్కడ బహుజన బతుకమ్మ అట పాట అడటం ఒక అదష్టంగా భావించి రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య అభిమానులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ శర్మ, బొబ్బల శ్రీనివాస్, సోమ సత్యం, భుజంగం, గ్రామ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బతకమ్మ సంబరాలతో శ్రీనివాస రామానుజన్ పాఠశాల



కాజీపేట, అక్టోబర్ 13, (మనం న్యూస్): గ్రేటర్ వరంగల్ పరిధిలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో వారం రోజుల ముందుగానే శుక్రవారం చిన్నారులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని తరగతుల పిల్లలు బతుకమ్మను కావలసిన రకరకాల పూలు తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో పేర్చి ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి ఎత్తయిన బతుకమ్మను పేర్చారు. విద్యార్థులందరు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులలోను ఐక్యత భావం, స్నేహ భావం ఆలోచన శక్తి సజనాత్మకతను పెంపొందడనికి వారు తెచ్చిన రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంసతి సంప్రదాయాలను కళలను కాపాడటానికి పిల్లలకు అలవాటు చేయడానికి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. నేడు పాశ్చాత్య సంస్రతి లో పిల్లలు కొట్టుకపోకుండా ప్రకతిలోని రంగురంగుల పూలను తీసుకొచ్చి ప్రకతిలో వారికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ సంప్రదాయ దుస్తులను ధరించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరెస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను తెలియజేసారు. విద్యార్థులు పేర్చిన బతుకమ్మను పిల్లలలో చిన్ననాటి నుంచే మన పండుగలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఈ ఉత్సవాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ ఆట ఆడి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

- యదేచ్ఛగా కంకర తోలకాలు
- అర్ధరాత్రి ఆగడాలు





వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 13, (మనం న్యూస్): అక్రమార్కుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఎటువంటి అనుమతులు లేకుండానే అర్ధరాత్రి అక్రమార్కులు దోపిడీకి తెర లేపారు. వారు అనుకున్నదే తడవుగా అర్ధరాత్రి ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా కంకర అక్రమ తవ్వకాలు చేపట్టారు. గోదావరి ఇసుక సొసైటీల మాటున రహదారి నిర్మాణాల పేరుతో మండల పరిధిలోని వీరభద్రవరం, అంకన్న గూడెం గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా మొరం తవ్వకాలు గత రెండు రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. రాత్రి చీకటి వేళలో మొదలవుతున్న వీరి ఆగడాలు తెల్లారే వరకు కొనసాగుతూనే ఉన్నాయి. అంకన్న గూడెం సమీపంలో ప్రభుత్వ భూమిలో అడవికి వెళ్లే మార్గంలో భారీ యంత్రాలు తో మొరం తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రజలు తిరిగే దారిని మూసివేస్తూ భారీ టిప్పర్లు సైతం కనపడనంతగా పెద్ద ఎత్తున గోతులు తీసి తవ్వకాలు సాగిస్తున్నారు. పదుల సంఖ్యలో టిప్పర్లతో తెల్లవార్లు మొరం తవ్వకాలు భారీ ఎత్తున సాగుతున్నా అధికారులు ఎవరూ ఆ వైపుగా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. అధికార పార్టీ నాయకుల అండదండలతోటే ఈ వ్యవహారం అంతా నడుస్తోందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరుగుతున్న వ్యవహారంలో అంకన్న గూడెం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఒక్కో వాహనం నుండి వంద రూపాయలు ప్రైవేట్ వ్యక్తి వసూలు చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జరుగుతున్న ప్రైవేటు వ్యక్తుల పెత్తనంపై ఎవరు నోరు మెదపడం లేదు. ఇసుక సొసైటీల మాటున అక్రమాలకు, అక్రమ తరలింపు ఉదంతంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## పొన్నాలకు సిగ్గుండాలి



న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : పొన్నాల లక్ష్మయ్య రాజీనామా పరిణామంపై కాంగ్రెస్ ఎంపీ, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. దాదాపు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో అభ్యర్థుల్ని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశం తర్వాత రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం పొన్నాల లక్ష్మయ్య చేసిన అతిపెద్ద నేరం. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా అప్పుడు 40 వేల ఓట్లతో ఓడిపోయారాయన. ఇప్పుడు పార్టీ మారడానికి పొన్నాలకు సిగ్గుండాలి అని రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి క్షమాపణలు చెప్పి.. పొన్నాల తక్షణమే తన రాజీనామా ఉపసంహరించుకోవాలని రేవంత్ డిమాండ్ చేశారు. ఇక బీసీలకు కాంగ్రెస్‌లో ప్రాధాన్యం దక్కడం లేదన్న పొన్నాల ఆరోపణలను రేవంత్ ఖండించారు. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ఈసారి ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇస్తుందని. ఎస్సీ, ఎస్టీ, బీసీలకే 50 శాతం సీట్లు ఇస్తామని రేవంత్ తెలిపారు. యాభై శాతం సీట్లు కొలిక్కి వచ్చాయి. మిగిలినవి త్వొందర్లోనే ఖరారు చేస్తాం. మస్కతి అలీంను చార్మినార్ నుంచి పోటీ చేయాలని కోరాం. ఆరు గ్యారెంటీలకు తోడుగా ప్రజాస్వామ్యం అనే గ్యారంటీ ఇస్తున్నాం. నూటికి నూరుశాతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇక. బీఆర్ఎస్ సర్కార్‌పైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. రిటైర్డ్ పోలీసు 'రావు' అధికారులు. కేసీఆర్ ప్రైవేట్ సైన్యంగా పని చేస్తున్నారు. స్టీఫెన్ రవీంద్ర క్రిస్టియన్ మైనార్టీల సమావేశం ఏర్పాటు చేయడం తగదు. తనకు నచ్చిన వారికి రామకృష్ణ రావు నిధులు విడుదల చేస్తున్నారు. అరవింద్ కుమార్ ఎన్నికల కోడ్ తర్వాత ల్యాండ్ కన్వర్షన్ చేస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతిపరులు ఫోన్ ట్యాప్ చేస్తున్నారు అని ఆరోపించిన రేవంత్. దీనిపై వెంటనే ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### పొన్నాలను పట్టించుకోవాల్సిన పని లేదు

గెలుపు ఆధారంగానే అభ్యర్థులను ఖరారు చేశామని తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీ తర్వాత ఆయన మాట్లాడుతూ.. 62 మంది అభ్యర్థులను ఎంపిక చేశాం. వామపక్షాలతో పొత్తుల అనంతరం మిగిలినవి ఫైనల్ చేస్తాం. బస్సు యాత్ర కంటే ముందే అభ్యర్థుల జాబితా విడుదల చేస్తాం అని అన్నారు. పొన్నాల ఎపిస్పొనా మురళీధరన్ స్పందిస్తూ. 'అభ్యర్థుల జాబితా విడుదల కంటే ముందు పొన్నాల ఎలా రాజీనామా చేస్తారు?. పార్టీలోకి చాలామంది నాయకులు వస్తుంటారు పోతుంటారు. పొన్నాల రాజీనామాను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా





వరంగల్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా సాయంత్రం పోలీస్ గెస్ట్ హౌస్ చేరుకొని సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ గా ఉన్న క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్రైమ్స్ డిసిపి మురళీధర్ పాటు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను. మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీ గాను 2012 వరంగల్ ఓఎస్, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018 లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మాసం డిఐజీ గా పదోన్నతి పొందిన అంబర్ కిషోర్ ఝా ఇటీవల రాచకొండ జాయింట్ గా సిపి నియమించబడ్డాడు. నూతన సిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో సెంట్రల్, వెస్ట్ జోన్ డిసిపి లు అబ్దుల్ బారీ, సీతారాం తోపాటు అదనపు డిసిపి లు, ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

## హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్): హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా సందీప్ శాండిల్య నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సందీప్ శాండిల్య పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రం పంపిన ప్యానల్ నుంచి అధికారులను ఈసీ ఎంపిక చేసింది. యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ కలెక్టర్‌గా ఆశీష్ సంగ్వాన్, రంగారెడ్డి కలెక్టర్‌గా భారతీ హోలీకేరి, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతం, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా నియామకం అయ్యారు.



**పోలీసు కమిషనర్లు, ఎస్పీల జాబితా.**

1. అంబర్ కిషోర్ ఝా – వరంగల్ పోలీసు కమిషనర్
2. కల్మేశ్వర్ సింగేనేవర్ – నిజామాబాద్ పోలీసు కమిషనర్
3. చెన్నూరి రూపేశ్ – సంగారెడ్డి ఎస్పీ
4. సింధూ శర్మ – కామారెడ్డి ఎస్పీ
5. సంప్రీత్ సింగ్ – జగిత్యాల ఎస్పీ
6. హర్షవర్ధన్ – మహబూబ్‌నగర్ ఎస్పీ
7. వైభవ్ రఘునాథ్ – నాగర్‌కర్నూల్ ఎస్పీ
8. రితిరాజ్ – జోగులాంబ గద్వాల్ ఎస్పీ
9. పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపతి రావ్ – మహబూబాబాద్ ఎస్పీ
10. యోగేష్ గౌతమ్ – నారాయణపేట ఎస్పీ
11. కిరణ్ ప్రభాకర్ – భూపాలపల్లి ఎస్పీ
12. రాహుల్ హెగ్డే – సూర్యాపేట ఎస్పీ

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. బదిలీ అయినవారిలో తొమ్మిది మంది జిల్లా కలెక్టర్లు, 25 మంది పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు ఉన్నారు. ఇందులో తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతోపాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు.

## 135 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

ముంబయి, అక్టోబర్ 13, (మనం న్యూస్) : మహారాష్ట్రలోని ముంబయిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టు రట్టైంది. ఎన్సీబీ అధికారులు దాదాపు రూ.135కోట్ల విలువ చేసే మాదకద్రవ్యాలను సీజ్ చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యవహారంలో ముగ్గురు విదేశీయులు సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు ఎన్సీబీ అధికారులు వెల్లడించారు. సీజ్ చేసిన డ్రగ్స్‌లో 6.9కిలోల కొకైన్, 200 కిలోల అల్ప్రాజోలం ఉన్నట్లు తెలిపారు. దక్షిణ ముంబయిలోని ఖేత్వాడీ ప్రాంతంలో ఓ హోటల్లో ఇద్దరు బొలీవియన్ మహిళల్ని అరెస్టు చేసిన ఎన్సీబీ అధికారులు.. వారి లోదుస్తులు, టూత్‌పేస్ట్, బట్టలు, కాస్మొటిక్ ట్యూబ్లు, సబ్బులు, పాదరక్షలు, మేకప్‌కిట్‌లలో దాచి ఉంచిన ఐదు కిలోల కొకైన్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్‌ను వారు పొడి, లిక్విడ్, పేస్ట్ రూపాల్లో ఆయా వస్తువుల్లో దాచి ఉంచారని ఎన్సీబీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ సింగ్ వెల్లడించారు. బ్రెజిల్లోని సావోపాలో కేంద్రంగా పనిచేస్తోన్న ముఠా వీరిద్దరినీ డ్రగ్స్ భారత్‌కు పంపిందని అధికారులు తెలిపారు. అలాగే, పలుచోట్ల జరిపిన దాడుల్లో మరికొందరిని అదుపులోకి తీసుకొని మాదకద్రవ్యాలను సీజ్ చేసినట్టు చెప్పారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

- హైదరాబాద్ నూతన సీపీ సందీప్

హైదరాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సూచన మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా నియమితులైన సందీప్ శాండిల్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో హైదరాబాద్ నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నగరంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దీనికి సంబంధించి కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది, అధికారులతో తాజా పరిస్థితులపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. నగరంలో ఎలాంటి సమస్య లేకుండా ఎన్నికలను నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కొత్తగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితా నుంచి ఒక్కో పోస్టుకు ఒకరిని ఎంపిక చేసి.. వివరాలను రాష్ట్రానికి పంపించింది. ఈసీ పంపించిన జాబితాలోని ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి జీవో విడుదల చేశారు. దీనిలో భాగంగానే హైదరాబాద్ పోలీసు కమిషనర్గా సందీప్ శాండిల్యను నియమించారు. సందీప్ శాండిల్య పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా పనిచేశారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా డీఎస్సీ వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా డీఎస్సీ వాయిదా వేస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు జరగాల్సిన స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్, భాషా పండిట్లు, ఎస్జీటీ పరీక్షలు వాయిదా పడ్డాయి. నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్జీటీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 5089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు డీఎస్సీ నిర్వహణకు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎన్నికల్లో ఫ్లైయింగ్ స్క్వాడ్ పాత్ర కీలకం

- ఇన్ఛార్జి సీపీ, విక్రమ్ సింగ్ మాన్



హైదరాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్): ఎన్నికలలో ఫ్లైయింగ్ స్కాడ్ (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వేలెన్స్(ఎస్ఎస్టీఎస్) బృందాల పాత్ర కీలకమని హైదరాబాద్ ఇన్చార్జి సీపీ, అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. శుక్రవారం జోనల్ డీసీపీలు, సిటీ పోలీస్ ఎలక్షన్ సెల్ డీసీపీలు, నోడల్ ఏసీపీలు, ఇన్చార్జీలు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలకు ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎస్పీఏ, అదనపు ఎస్పీ వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్కు(టోల్ ఫ్రీ నెంబర్ 1950)కు ఫోన్ చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## అమర్ ల్యాబ్‌లో పేలిన రియాక్టర్.. పలువురి పరిస్థితి విషమం

సంగారెడ్డి, అక్టోబర్ 13, (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలో శుక్రవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అమర్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. పేలుడు ధాటికి అధిక సంఖ్యలో కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# రఫ్ఫాడించిన ఫెర్గూసన్, బౌల్ట్.. న్యూజిలాండ్ ముందు ఈజీ టార్గెట్!

చెన్నై: వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్లో బంగ్లాదేశ్ బ్యాటర్లు తేలిపోయారు. కివీస్ స్టార్ పేసర్లు లాకీ ఫెర్గూసన్(3/49), ట్రెంట్ బౌల్ట్(2/36), మ్యాట్ హెన్రీ(2/56) రఫ్ఫాడించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 245 పరుగులే చేసింది. బంగ్లా బ్యాటర్లలో ముష్ఫికర్ రహీమ్(74 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 66) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ షకీబ్ అల్ హసన్(51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 40), టెయిలెండర్ మహ్మదుల్లా(49 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 41 నాటౌట్) పర్వాలేదనిపించారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పరుగుల ఖాతా తెరవకుండానే లిటన్ దాస్(0) వికెట్ కోల్పోయింది. ట్రెంట్ బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్కే లిటన్ దాస్ క్యాచ్ ఔటై వెనుదిరిగాడు. మరో ఓపెనర్ తానిజ్ హసన్(16)ను ఫెర్గూసన్ ఔట్ చేయడంతో పవర్ ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లకు 46 పరుగులే చేసింది. ఆచితూచి ఆడిన మెహిదీ హసన్(36)ను ఫెర్గూస్ ఔట్ చేయగా.. ఆ మరుసటి ఓవర్లోనే నజ్ముల్ షాంటో(7)ను గ్లేన్ ఫిలిప్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో బంగ్లాదేశ్ 56 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈపరిస్థితుల్లో కెప్టెన్ షకీబ్ అల్ హసన్, ముష్ఫికర్ రహీమ్ జట్టును ఆదుకున్నారు. ఆచితూచి ఆడిన ఈ జోడీ ఐదో వికెట్కు 96 పరుగులు భాగస్వామ్యం నమోదు చేసింది. హాఫ్ సెంచరీకి చేరువైన షకీబ్ అల్ హసన్ను ఫెర్గూసన్ కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. అనంతరం ముష్ఫికర్ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. అతన్ని మ్యాట్ హెన్రీ క్లీన్ బౌల్ చేశాడు. ఆ వెంటనే టౌహిడ్ హ్రిదయ్(13)ను బౌల్ ఔట్ చేయగా.. టస్కిన్ అహ్మద్(4) సాంట్నర్ పెవిలియన్ చేర్చాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్(4)ను హెన్రీ పెవిలియన్ చేర్చగా.. మహ్మదుల్లా విలువైన పరుగులతో జట్టుకు పోరాడే లక్ష్యాన్ని అందించాడు.

## టీమిండియాపై ఆ రికార్డ్ సాధించాక సెల్ఫీలు దిగుతా..




భారత్తో మ్యాచ్ అంటే చాలు పాకిస్తాన్ ఆటగాళ్లు కొద్దిగా ఓవర్ యాక్షన్ చేస్తూనే ఉంటారు. శనివారం వరల్ కప్ మ్యాచ్ నేపథ్యంలో కూడా ఆ జట్టు ఆటగాళ్లు అలాంటి కామెంట్సే చేస్తున్నారు. తాజాగా పేసర్ షాహీన్ షా అఫ్రిదీ ఇచ్చిన ఓ స్టేట్మెంట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఫ్యాన్స్ అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ రానే వచ్చింది. వరల్ కప్లో భాగంగా ఈ రెండు జట్లు శనివారం తలపడబోతున్నాయి. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్నాయి. నెట్స్లో చెమటోడ్చి ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆ జట్టు పేసర్ షాహీన్ షా అఫ్రిదీ టీమిండియా బ్యాటర్ల గురించి షాకింగ్ కామెంట్స్ చేశాడు.ప్రాక్టీస్ ముగించుకుని గ్రౌండ్ బయటకు వెళుతున్న షాహీన్ను రిపోర్టర్లు, ఫ్యాన్స్ చుట్టుముట్టారు. రిపోర్టర్లు మ్యాచ్ గురించి, ప్రాక్టీస్ గురించి ప్రశ్నలడుగుతుంటే.. ఫ్యాన్స్ సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో షాహీన్.. 'సెల్ఫీ కచ్చితంగా ఇస్తాను. కానీ భారత్‌పై 5 వికెట్లు తీసిన తర్వాత..' అన్నాడు. ఈ కామెంట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇక షాహీన్ కామెంట్స్పై భారత ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. 'బౌలింగ్ చేయడంపై కాన్సన్ట్రేషన్ చెయ్.. నోటికొచ్చిన కామెంట్స్ చేయడంపై కాదు.. ' అని ఓ యూజర్ కామెంట్ చేస్తే.. ఇంకో యూజర్.. 'మీ పాకిస్తాన్ ఆటగాళ్లకి ఈ బిల్డప్ తప్ప గ్రౌండ్లో భారత్ను ఎదుర్కోవడం రాదు..' అని ట్రోల్ చేశాడు. ఇదిలా ఉంటే ఈ మధ్య కాలంలో షాహీన్ రికార్డు అంత గొప్పగా ఏమీ లేదు. ఆసియా కప్ 2023లో భారత్తో జరిగిన ఏకైక మ్యాచ్లో షాహీన్ బౌలింగ్లో విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ బౌండరీల మోత మోగించారు. అలాగే ఈ వరల్ కప్లో హారిస్ రవూఫ్, హసన్ అలీ అద్భుత బౌలింగ్తో రాణిస్తుంటే వాళ్లముందు షాహీన్ తేలిపోతున్నాడు. నెదర్లాండ్స్తో జరిగిన తొలి మ్యాచ్లో 7 ఓవర్లు వేసిన షాహీన్ 37 రన్స్ ఇచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో 9 ఓవర్లేసిన షాహీన్.. 66 పరుగులిచ్చి 1 వికెట్ తీసుకున్నాడు. బౌలింగ్‌తోమరి భారత్పై 5 వికెట్లు ఎలా తీస్తాడో చూడాలి మరి.

## ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్.. భారత్, పాక్ మ్యాచ్ జరగదా?

క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న భారత్, పాకిస్తాన్ మ్యాచ్ పూర్తిగా జరిగేలా కనిపించడం లేదు. దీనికి భారత వాతావరణ శాఖ విడుదల చేసిన రిపోర్టే కారణం. ఈ రిపోర్ట్ చూసిన ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. మ్యాచ్ అంతరాయం లేకుండా జరిగేలా చూడాలని దేవుడికి ప్రార్థనలు కూడా చేస్తున్నారు. వన్డే వరల్ కప్లో భాగంగా అక్టోబర్ 14 శనివారం అహ్మదాబాద్ వేదికగా దాయాదుల సమరం జరగనుంది.ఈ మ్యాచ్ కోసం క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే భారత వాతావరణ శాఖ అందరికీ షాకిస్తూ మ్యాచ్ జరిగే సమయంలో వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఐఎండీ నివేదిక ప్రకారం.. శనివారం అహ్మదాబాద్లో 30-35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండొచ్చు. అలాగే ఈ ప్రాంతంలో వర్షం కూడా పడవచ్చు. ముఖ్యంగా మ్యాచ్ జరిగే సమయంలో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. కాగా.. వరల్ కప్ 2023లో భారత్, పాకిస్తాన్ ఇప్పటివరకు చెరో రెండు మ్యాచ్లు ఆడడమే కాకుండా.. రెండింటిలోనూ విజయం సాధించి మంచి ఊపుమీదున్నాయి. అలాగే భారత జట్టు వన్డే ప్రపంచ కప్లో ఇప్పటివరకు పాకిస్తాన్ ఒక్కసారి కూడా ఓడిపోలేదు. 7 మ్యాచ్లో 7 సార్లు విజయం సాధించింది. దీంతో ఈ రికార్డును కాపాడుకోవాలని టీమిండియా చూస్తోంది. మరోపక్క ఈ మ్యాచ్లో ఎలాగైనా భారత్పై గెలిచి చరిత్రను తిరగరాయాలని పాకిస్తాన్ ఉవ్విళ్లూరుతోంది. ఇదిలా ఉంటే ఆసియా కప్ సమయంలో కూడా భారత్, పాక్ మధ్య గ్రూప్ స్టేజ్లో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిగా రద్దైంది. సెమీఫైనల్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రిజర్వ్ డేన ఆడాల్సి వచ్చింది.

### భారత్ తుది జట్టు (అంచనా):



రోహిత్ శర్మ (కెప్టెన్), ఇషాన్ కిషన్/శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

### పాకిస్తాన్ తుది జట్టు (అంచనా):

అబ్దుల్లా షఫీక్, ఇమామ్-ఉల్-హక్, బాబర్ ఆజమ్ (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), సాద్ షకీల్, ఇఫ్తికర్ అహ్మద్, షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్, హసన్ అలీ, షాహీన్ అఫ్రిది, హరీస్ రౌఫ్.

## కివీస్ విజయ లక్ష్యం 246.. స్కోర్ కోసం శ్రమించిన బంగ్లా బ్యాటర్లు




వన్డే ప్రపంచ కప్-2023 టోర్నీలో భాగంగా శుక్రవారం చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా న్యూజిలాండ్ ముంగిట బంగ్లాదేశ్ 246 పరుగుల విజయ లక్ష్యాన్ని విధించింది. బౌలింగ్కు అనుకూలంగా పిచ్ ఉండటంతో బంగ్లాదేశ్ బ్యాటర్లు పరుగులు రాబట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన బంగ్లాదేశ్ ఓపెనర్ లిటన్ దాస్ తొలి బంతికే డకౌట్ అయ్యాడు. రెండో వికెట్ భాగస్వామ్యానికి మెహిందీ హాసన్ శాంతో 30, తన్జిత్ హసన్ 16 పరుగులతో స్కోర్ పెంచడానికి ప్రయత్నించారు. రెండో వికెట్‌కు 40 పరుగులు జత చేసిన తర్వాత తన్జిద్ హసన్.. మెహిందీ హాసన్ శాంతో ఔట్ కావడంతో బంగ్లాదేశ్ కష్టాల్లో చిక్కుకున్నది. తర్వాత బ్యాటింగ్కు వచ్చిన కెప్టెన్ షాకీబ్ అల్ హసన్తో ముష్ఫీకర్ రహీమ్.. ఐదో వికెట్ భాగస్వామ్యానికి 50 పరుగులు జోడించాడు. ముషీఫర్ రహీమ్ 66 పరుగులు, సారథి షాకీబ్ అల్ హసన్ 40 పరుగులతో పర్వాలేదనిపించారు. బ్యాటింగ్ ముగిసే సమయానికి మహ్మదుల్లా 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు మాత్రమే కోల్పోయి బంగ్లాదేశ్ 245 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు లకీ ఫెర్గూసన్ మూడు, ట్రెంట్ బౌల్ట్, మ్యాట్ హెన్రీ రెండేసి వికెట్లు, మిచెల్ శాంత్నర్, గ్లెన్ ఫిలిప్స్ ఒక్కో వికెట్ తీశారు.



## మరోసారి అఖిరాపై రేణు దేశాయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

టాలీవుడ్ స్టార్ హీరో, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పవన్ కళ్యాణ్ వారసుడుగా అఖీరా ఎప్పుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తారు అంటూ ఫ్యాన్స్ లో ఉన్న ప్రశ్న ఇది. అయితే మరోసారి ఈ ఇంట్రెస్టింగ్ క్వశ్చన్‌పై రేణు దేశాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆఖిరా మ్యూజిక్ మరియు ప్రొడక్షన్ కోర్స్‌లు నేర్చుకుంటున్నాడు అని, స్క్రిపట్స్ కూడా రాస్తున్నాడు అని అన్నారు. ప్రస్తుతానికి నటుడు అవ్వాలనే ఆసక్తి అతనికి లేదు. అయితే నేను కానీ, పవన్ కళ్యాణ్ కానీ నటుడు గా చేయాలని ఫోర్స్ కూడా చేయడం లేదు అంటూ చెప్పుకొచ్చారు. రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్ గా మారాయి. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజ ప్రధాన పాత్రలో నటించిన టైగర్ నాగేశ్వర రావు చిత్రం లో రేణు దేశాయ్ కీలక పాత్రలో నటించింది.

మనం సినిమా

manamcinema



## అలా ప్రయత్నించినా బాలీవుడ్‌లో మద్దతు ఉండదు..

ఆశించిన స్థాయిలో టాలీవుడ్‌లో ప్రేక్షకాదరణ దక్కకపోవడంతో బాలీవుడ్‌కు మకాం మార్చారు హీరోయిన్ తాప్సీ. అక్కడ స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 'ధక్ ధక్' అనే సినిమాకు నిర్మాతగానూ వ్యవహరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాకు కథే ముఖ్యమని చెప్పడం నిజం కాదన్నారు. కథ ఒక్కలైన్ చెప్పగానే వెంటనే 'హీరో ఎవరు?' అని అందరూ అడుగుతారంటూ బాలీవుడ్ ఇండస్ట్రీపై కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'సినిమాలకు కంటెంట్ ముఖ్యం అనేది నేను నిర్మాతగా మారగానే చెదిరిపోయింది. కథ ఒక్కలైన్ వినగానే హీరో గురించి అడుగుతారు. నేను హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పుడు నా సహనటుడు ఎవరు?నిర్మాతలు ఎవరు? అని ఎప్పుడూ అడగలేదు. చాలా మంది కొత్త దర్శకులతో పనిచేశాను. అలాగే కొందరు హీరోల తొలి సినిమాల్లోనూ నేను నటించాను' అని అన్నారు. ఇక ఓటీటీలు వచ్చాక పెద్ద నిర్మాణసంస్థలు కూడా ఉనికి కోల్పోతున్నాయని తాప్సీ చెప్పారు. 'చిన్న సినిమాల డిజిటల్ హక్కులను విడుదలకు ముందే తక్కువ ధరకే పొందుతున్నారు. దీని వల్ల ఆ సినిమాలను విడుదల చేయడానికి కనీస ఆసక్తి కూడా ఉండదు. అది పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పెద్ద ప్రాజెక్టులకు మాత్రమే కావాల్సినంత ప్రచారం చేస్తారు. అలాంటప్పుడు చిన్న సినిమాలు ఎలా విజయం సాధిస్తాయి. దీంతో హీరోల మధ్యే ఎంతో గ్యాప్ పెరిగిపోతుంది. అయినా, బాలీవుడ్ అర్థవంతమైన, కొత్త వాటిని ప్రయత్నించదు. ఒకవేళ నాలాంటి వాళ్లు అలా ప్రయత్నించినా మద్దతు లభించదు. ఎవరో అరుదుగా మాత్రమే మద్దతిస్తారు. ఈ ధోరణిలో మార్పు రావాలి' అని తాప్సీ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారాయి.

## భగవంత్ కేసరి నుండి వర్కింగ్ స్టిల్స్ రిలీజ్



నటసింహం నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి అక్టో బర్ 19న వరల్ వైడ్‌గా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అయిపోయింది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. మంచి హైప్ నెలకొని ఉండటంతో యూఎస్‌లో కూడా ప్రీ సేల్స్ చాలా జోరుగా సాగుతున్నాయి. అయితే మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుండి కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను రిలీజ్ చేశారు. కాజల్ అగర్వాల్, శ్రీలీల, డైరెక్టర్ అనిల్ రావిపూడిలతో పాటు ఉన్న ఫోటోలను షేర్ చేశారు. ఇవి ఆడి యెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.